10.07_Thur-Tharanam 1-8.qxd 7/9/2024 7:02 PM Page 1




www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**బుధవారం** జూలై 10,2024
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం – గ్రీష్మ ఋతువుఆషాఢ మాసం – శుక్ల పక్షం
తిథి : చవితి ఉ6.36 వరకుతదుపరి పంచమి
వారం : బుధవారం (సౌమ్యవాసరే)నక్షత్రం : మఖ ఉ9.55 వరకుయోగం : వ్యతీపాత తె3.27 వరకు
కరణం : భద్ర ఉ6.36 వరకుతదుపరి బవ రా7.28 వరకువ : 6.43 – 8.28దుర్ముహూర్తము : ఉ11.38 – 12.30అమృతకాలం : ఉ7.13 – 8.57
మరల తె5.16నుండి5 : 12.00 –1.30
యమగండ/కేతుకాలం : ఉ7.30 – 9.00
సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 264 వైఎస్ఆర్/కడప బుధవారం 10 జూలై 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 264 YSR/KADAPA Wednesday, 10 July 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# రష్యా సైన్యంలోని భారతీయులకు విముక్తి..

### మోదీతో విందులో పుతిన్ నిర్ణయం

ఇంటర్నెట్ డెస్క్: జులై 09 (తరణం బ్యూరో)రష్యాకు వెళ్లిన కొందరు భారతీయులు అనూహ్య పరిస్థితుల్లో అక్కడి ఆర్మీ వద్ద చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ఉక్రెయిన్ తో యుద్ధంలో వారంతా మాస్కో సైన్యానికి సహాయకులుగా పని చేస్తున్నారు.అయితే, వారందరినీ వదిలిపెట్టేందుకు రష్యా తాజాగా అంగీకరించినట్లు తెలుస్తోంది. ఇరు దేశాధినేతలు మోదీ, పుతిన్ భేటీలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం మాస్కో చేరుకున్నారు. ఆయన గౌరవార్థం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నిన్న రాత్రి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ ప్రైవేట్ డిన్నర్‌లో యుద్ధంలో పనిచేస్తున్న భారతీయుల అంశాన్ని మన ప్రధాని పుతిన్ వద్ద ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఇందుకు అంగీకరించిన రష్యా అధినేత.. వారిని విధుల నుంచి బయటకు తీసుకొచ్చి క్షేమంగా స్వదేశానికి పంపిస్తామని హామీ ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల ఆశ చూపి భారత్ నుంచి కొంతమంది యువకులను మోసపూరితంగా రష్యాకు తరలించి ఉక్రెయిన్‌తో యుద్ధంలోకి దింపారని గతంలో కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. వీరిలో కనీసం నలుగురు భారతీయులు యుద్ధం చేస్తూ ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. దీనిపై అప్పట్లో కేంద్ర విదేశాంగ శాఖ స్పందించి మాస్కో అధికారులతో సంప్రదింపులు జరిపింది. ఈ క్రమంలోనే కొంతమంది భారతీయులు సురక్షితంగా స్వదేశానికి తిరిగొచ్చారు. ఇంకా 30-40 మంది భారత యువకులు ఉక్రెయిన్‌తో యుద్ధంలో ఉన్నట్లు సమాచారం.మాకు భారత్ వ్యూహాత్మక భాగస్వామి.. పుతిన్‌తో మోదీ భేటీపై అమెరికాయుద్ధంపై మోదీ సూచన..ఈ విందు సమావేశంలో ఇరు దేశాధినేతలు ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం సహా పలు అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరిపారు. ''దేశాల ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వాన్ని భారత్ ఎల్లప్పుడూ



గౌరవిస్తుంది. యుద్ధభూమిలో దేనికీ పరిష్కారాలు లభించవు. చర్చలు, దౌత్యమే ముందుకెళ్లే మార్గాలు'' అని ఈ సందర్భంగా మోదీ పుతిన్‌కు సూచించినట్లు సమాచారం. 2022లో ఉక్రెయిన్‌పై మాస్కో సైనిక చర్య ప్రారంభించిన తర్వాత మోదీ రష్యాకు వెళ్లడం ఇదే తొలిసారి. గతంలో షాంఘై సదస్సు సమయంలో ఈ దేశాధినేతలు ముఖాముఖి భేటీ అవ్వగా.. 'ఇది యుద్ధాల శకం కాదు' అని ప్రధాని సూచించారు.ఇక, భారత ప్రధానిగా వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన మోదీని రష్యా అధినేత ప్రశంసలతో ముంచెత్తారు. 'ఇది యాదృచ్ఛికంగా సాధించిన విజయం కాదు. ఎన్నోఏళ్లుగా మీరు చేసిన కృషికి, మీ శ్రమకు దక్కిన ఫలితం. మీకు మీ సొంత ఆలోచనలున్నాయి. మీరు ఎంతో శక్తిమంతమైన వ్యక్తి. భారత్, భారతీయుల ప్రయోజనాల కోసం లక్ష్యాలను సాధించగల దిట్ట' అని పుతిన్ కొనియాడారు.

# క్రికెటర్ మహమ్మద్ సిరాజ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు



హైదరాబాద్ జులై 09. (తరణం బ్యూరో): సీఎం రేవంత్‌రెడ్డిని భారత క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు టీమ్ ఇండియా జెర్సీని బహూకరించారు. టీ20 ప్రపంచకప్ సాధించినందుకు సిరాజ్‌ను సీఎం అభినందించారు.కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత అజహరుద్దీన్ పాల్గొన్నారు. ఇటీవల టీ20 ప్రపంచకప్ సాధించిన భారత జట్టులో సిరాజ్ ఉన్నారు. ప్రపంచకప్ ట్రోఫీ గెలిచిన తర్వాత హైదరాబాద్ వచ్చిన ఆయనకు అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఆ సమయంలో ఓపెన్‌టాప్ వాహనంపై వస్తూ ఆయన పాట పాడి అభిమానుల్లో జోష్ పెంచారు.

# అమెరికాలో నలుగురు తెలుగువాళ్లు అరెస్ట్

వాషింగ్టన్: జులై 09. (తరణం బ్యూరో) అమెరికాలో నలుగురు తెలుగువాళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. నకిలీ కంపెనీలు సృష్టించి కొంతమందితో బలవంతంగా పని చేయించుకుంటున్నట్లు గుర్తించారు.వివిధ ప్రాంతాల్లో దాదాపు 100 మందికి పైగా పనిచేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. పోలీసుల సోదాల్లో ఒకే ఇంట్లో 15 మందిని గుర్తించడం గమనార్హం.ప్రిన్స్‌టన్ పోలీసుల వివరాల ప్రకారం.. గిన్స్‌బర్గ్ లేన్‌లోని ఓ ఇంట్లో అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం అందింది. 2024 మార్చి 13న ప్రిన్స్‌టన్ పోలీసు సీఐడీ విభాగం సంతోష్ కట్కూరి ఇంట్లో సోదాలు జరిపింది. మొత్తం 15 మంది యువతులతో ఆయన భార్య ద్వారక పని చేయిస్తున్నట్లు తేలింది. వీరంతా బలవంతంగా పని చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. వారినుంచి ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లు, ప్రింటర్లు సహా పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.తర్వాత జరిపిన దర్యాప్తులో ప్రిన్స్‌టన్, మెలిసా, మెకెన్నీ ప్రాంతాల్లోనూ బాధితులను గుర్తించారు. ఎలక్ట్రానిక్స్ పరికరాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన పోలీసులు.. అక్రమంగా కంపెనీలు నెలకొల్పి కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు తేల్చారు. సంతోష్, ద్వారకతో పాటు చందన్ దాసిరెడ్డి, అనిల్ మాలె సైతం వీరికి సహకరించినట్లు తెలిసింది. ఈ నలుగురిపైనా అరెస్ట్ వారెంట్ జారీ చేసింది.గిన్స్‌బర్గ్ ప్రాంతంలో పనిచేసే ఓ శ్రామికుడు అపార్ట్‌మెంట్‌లో చాలామంది పని చేస్తుండడం



గమనించాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వటంతో విషయం వెలుగులోకి వచ్చింది. అక్కడ పనిచేసే వారిని ప్రశ్నించగా.. డాలస్ కేంద్రంగా పనిచేస్తున్న ఓ భారత ఏజెన్సీలో నలుగురు వ్యక్తులు తమతో బలవంతంగా పని చేయించుకుంటున్నారని వెల్లడించారు

# పథకాల అమలుకు బ్యాంకర్లు సహకరించాలి:

### చంద్రబాబు



అమరావతి జులై 09. (తరణం బ్యూరో): ఏపీ సచివాలయంలో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు బ్యాంకర్లకు ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు. డీబీటీ పథకాల అమలు, అభివృద్ధికి బ్యాంకర్ల సహాయం అవసరమని పేర్కొన్నారు. సబ్సిడీ రుణాలు, వివిధ పథకాల లబ్ధిదారులకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. డ్వాక్రా సంఘాల బలోపేతంలో బ్యాంకర్లదే కీలక పాత్ర అని వ్యాఖ్యానించారు.

# బడ్జెట్ 2024: అటల్ పెన్షన్ యోజన ₹10 వేలకు పెంపు



దిల్లీ: జులై 09. (తరణం బ్యూరో)సామాజిక భద్రతా పథకం అటల్ పెన్షన్ యోజనలో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేపట్టే అవకాశం ఉంది. ఈ పథకం కింద అందించే పెన్షన్ మొత్తాన్ని పెంచే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోంది.గ్యారెంటీ పెన్షన్ మొత్తాన్ని రూ.5 వేలు నుంచి రూ.10 వేలకు పెంచాలని చూస్తోంది. ఈ పెంపు ద్వారా ప్రభుత్వ ఖజానాపై పడే భారాన్ని అంచనా వేస్తోందని సమాచారం. అటల్ పెన్షన్ యోజనను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు గ్యారెంటీగా ఇచ్చే మొత్తాన్ని పెంచేందుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని సంబంధిత వర్గాలు తెలిపినట్లు ఆంగ్ల పత్రికల్లో కథనాలు వస్తున్నాయి.అసంఘటిత రంగంలో పనిచేస్తూ ఎలాంటి పింఛను పథకాలకు నోచుకోని వారికోసం అటల్ పెన్షన్ యోజన పథకాన్ని 2015 బడ్జెట్‌లో ప్రకటించారు. నెలకు రూ.1000-5000 వరకు పెన్షన్ అందుతుంది. 18 నుంచి 40 సంవత్సరాల మధ్య వయసున్న వ్యక్తులు ఈ పథకంలో చేరొచ్చు. అందుకు అనుగుణంగా నెలనెలా చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ పథకంలో 6.62 కోట్ల మంది చేరారు. ఒక్క 2023-24 ఆర్థిక సంవత్సరంలోనే 1.22 కోట్ల మంది ఈ పథకంలో చేరారు. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ దీన్ని నిర్వహిస్తుంది.

# పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు.

### . రెడ్ అలర్ట్ ప్రకటించిన వాతావరణ శాఖ



ఇంటర్నెట్‌డెస్క్ జులై 09. (తరణం బ్యూరో): రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు, కుంభవృష్టి కురిసే అవకాశం ఉందని గోవా, కర్ణాటక, మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్‌ల్లో భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది.నిన్న ముంబయిలో భారీ వర్షాల దెబ్బకు జనజీవనం స్తంభించిన విషయం తెలిసిందే. ఇక అస్సాం, మేఘాలయాల్లో ఆరెంజ్ అలర్ట్‌ను ప్రకటించింది. జులై 12న పశ్చిమబెంగాల్, సిక్కింలలో భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. బిహార్‌లో రానున్న మూడు రోజులు వానలు పడతాయని పేర్కొంది. అస్సాం, అరుణాచల్ ప్రదేశ్‌లలో మాత్రం జులై 11 వరకు పరిస్థితిలో మార్పు ఉండకపోవచ్చని అంచనా వేసింది. జులై 12న దిల్లీ, హరియాణ, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, యూపీ, మధ్యప్రదేశ్ , ఛత్తీస్‌గఢ్‌లో కూడా జడివానలు కురవొచ్చని పేర్కొంది. ముంబయిలో పాఠశాలలకు నేడు బీఎంసీ సెలవు ప్రకటించింది. మరోవైపు పుణేలో కూడా 12వ తరగతి వరకు విద్యాసంస్థలు పని చేయవు. రాయగఢ్‌లో కూడా పలు ప్రాంతాలు జలమయం కావడంతో కాలేజీలు, పాఠశాలలు మూసివేశారు. పాల్ఘర్, థానే, నాసిక్, జల్‌గావ్, అహ్మద్‌నగర్, కొల్హాపూర్, షోలాపూర్, సింగ్లి, ఔరంగాబాద్, జల్నా, అమరావతి, చంద్రపూర్, గడ్చిరౌలిలో నేడు ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

**గ్రామ పంచాయతీ కార్యాలయం, సైదాపురం**

**టెండరు ప్రకటన** **తేది: 09-07-2024**

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సైదాపురం మండలం, సైదాపురం గ్రామ పంచాయతీ నందు **6** మంది స్వీపర్లు, ట్రాక్టరు డ్రైవరు ఒకరు, ఎలక్ట్రీషియన్ ఒకరు, **5** మంది PWS స్కీము ఆపరేటర్లు కలిపి మొత్తం 13 మందిని సప్లయి చేసి సేవలు అందించుటకు గాను కాంట్రాక్టుకు టెండరు దాఖలు చేసుకొనవలసినదిగా కోరడమైనది. అనగా **01-04-2024** నుండి **31-03-2025** వరకు ఒక సంవత్సర కాలము పని చేయుటకు పంచాయతీ కార్యదర్శి గారి వద్ద **15-07-2024** తేది ఉదయం 11 గం॥లకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆసక్తి గల వారు టెండరు దాఖలు చేసుకొనవలసినదిగా కోరడమైనది. అదే రోజు మధ్యాహ్నం 3.00 గం॥లకు టెండరు దారుని సమక్షంలో టెండరు కవర్లు తెరవబడునని తెలియజేయడమైనది.

గమనిక: టెండరుదారుడు రూ.1000/- డిపాజిట్ చెల్లించి దరఖాస్తు చేసుకొనవలెను.

ఇట్లు : **ఇ.శశిఇంద్రాణి**, పంచాయతీ కార్యదర్శి
సైదాపురం గ్రామ పంచాయతీ, సైదాపురం (మం), శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

# న్యాయ విజ్ఞాన సదస్సు



కడప జూలై 9 (తరణం విలేకరి)కడప పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలోన్యాయ సహాయ సలహా కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో మనోహర్, శ్రీనివాసరావు విద్యార్థులకు హెల్మెట్ వినియోగం తో పాటు పలు చట్టాల గురించి అవగాహనను కలిగించారు.ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా ప్రిన్సిపల్ శ్రీమతి నూర్జహాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజారావు,అధ్యాపకులు హబీబుల్లా,శివహరిప్రసాద్రెడ్డి,చంద్రమౌళి,వెంకట్రామిరెడ్డి,శివరామి రెడ్డి,సుధాకర్ రెడ్డి,దక్షిణామూర్తి, యోగేశ్వర్ రెడ్డి తదితర అధ్యాపకులతో పాటు,అధ్యాపకేతర సిబ్బంది కూడా పాల్గొని విజయవంతం చేశారు

# ఏపీకి చెందిన ప్రిన్సిపల్ దారుణ హత్య



కడప జూలై 9 (తరణం క్రైమ్ రిపోర్టర్)ఏపీకి చెందిన ప్రిన్సిపల్ దారుణ హత్యఏపీలోని ఒంగోలుకు చెందిన రాజేష్ అసోంలో దారుణ హత్యకు గురయ్యారు. రాజేష్ అసోంలోని శివసాగర్‌లోని ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపల్, లెక్చరర్‌గా పని చేస్తున్నారు. ఇంటర్ ఫస్టియర్ విద్యార్థికి కెమెస్ట్రీలో తక్కువ మార్కులు రావడంతో పాటు ప్రవర్తన బాలేదని మందలించారు. దాంతో ఆ విద్యార్థి కక్ష పెంచుకున్నాడు. రాజేష్ క్లాస్ చెబుతున్న సమయంలో ఆ విద్యార్థి కత్తితో దాడి చేశాడు. ఆస్పత్రికి తీసుకెళ్లే క్రమంలో రాజేష్ మరణించారు.

# 'మలేరియా,డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తం'

### ..కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద



(విశాఖపట్నం.జూలై 09,తరణం ప్రతినిధి)ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై కేజీహెచ్ వైద్యులు సిబ్బందిని అప్రమత్తం చేసామని సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద తెలిపారు.వార్డులకు చికిత్స కోసం ప్రతిరోజు ఎంతమంది వస్తున్నారో ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధులకు సంబంధించి ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారన్నారు.రోగులకు ఎటువంటి ఇబ్బంది కలకుండా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.

# మందకృష్ణ మాదిగను కలిసిన మైదుకూరు యం.ఆర్.పి.యస్. నాయకులు



బ్రహ్మంగారి మఠం, జూలై 09(తరణం విలేఖరి) : యం.ఆర్.పి.యస్. వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ను హైదరాబాదులోని వారి స్వగృహంలో మైదుకూరు నియోజకవర్గం యం.ఆర్.పి.యస్. , యం.యస్.పి. ఇన్చార్జి జంపంగి జయచంద్ర మాదిగ ఆధ్వర్యంలో బ్రహ్మంగారి మఠం మండల అధ్యక్షులు యర్రంపల్లె జ్ఞానేశ్వర్ మాదిగ, పీటర్ మాదిగ, నాగిపోగు అనుదీప్ సుకుమార్ లు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా మెమెంటుతో మందకృష్ణ మాదిగను ఘనంగా సన్మానించారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి పంచ లోహ వినాయక విగ్రహం వితరణ.

### ఏబిసి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి.

మదనపల్లి జులై 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి తరణం విలేఖరి ) :ఏబిసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయానికి పంచలోహ వినాయక విగ్రహన్ని అందించడం జరిగిందని ఏబిసి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి స్పష్టం చేశారు. మంగళవారం మదనపల్లె నవయుగ స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, శ్రీ గోవిందమాంబ సమేత జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయం లో నిత్యపూజ నిర్వహించుట కొరకు భక్తితో శ్రీ మహాగణపతి దేవుని పంచలోహ విగ్రహం సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మరియు వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్య భోగ భాగ్యములు ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తు, ఆశీర్వాదం అందజేశారు. అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ స్వామి వారి కృపా కటాక్షం తో ఆలయ అభివృద్ధి కి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అలాగే ప్రజలందరికి స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వేడుకొన్నారు . ఈ



కార్యక్రమం లో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయట్రస్టు, భక్తబృందం అర్చక బృందం, విశ్వ బ్రాహ్మణసంఘం, నవ యుగ స్వర్ణకార సంఘంప్రతినిధులు పాల్గొన్నారు.

# వంద శాతం వికలత్వంవున్నా తొలగించిన పెన్షన్లు తిరిగి పునరుద్ధరించాలి.

### మదనపల్లి ఆర్డీఓ మరియు ఎమ్మెల్యే కి వినతి.
### ఎన్టిఆర్ బరోసా పెన్షన్లు పెంపు పై హర్షం.
### ఎమ్మెల్యే కి సన్మానం.

మదనపల్లి జులై 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి డివిజన్ చెవిటి మూగ సంఘం ఆధ్వర్యంలో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా మరియు ఆర్డీఓ కు వంద శాతం వికలత్వము వున్న సాంకేతిక కారణాలను చూపుతూ తొలగించిన పెన్షన్లు తిరిగి పునరుద్ధ రించాలని కోరుతూ నిరసన తెలిపి వినతి పత్రం అంద జేశారు. వికలాంగు లకు పించను మూడు వేల నుండి ఆరు వేల రూపాయలకు పెంచడం పైన సి.యం.నారా చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మెల్యే షాజహాన్ బాషా కు ధన్యవాదములు తెలిపారు. మదనపల్లె డివిజన్ నందు సుమారు 300 మంది చెవిటి మూగవారున్నారని , కావున వంద శాతం వికలత్వము వున్న అందరికి న్యాయం చేయాలని కోరారు. నిరుద్యోగ భృతిని ప్రతి మూగ చెవిటి సభ్యునికి రూ.3వేలు ఇవ్వాలని, మూగ చెవిటి కుటుంబానికి ఉచిత గృహము నిర్మించి ఇవ్వాలని, స్మార్ట్ ఫోన్, కంప్యూటర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సకలాంగును వికలాంగులు వివాహము చేసుకొన్న 15 సం.లు పైబడిన వారికి 3లక్షలు, ప్రతి చెవిటి మూగ మహిళలకు రూ.1,500 రూపాయలు ఇవ్వాలని కోరారు. చెవిటి మూగ మహిళలకు కుట్టు మిషన్ లను ఉచితంగా ఇన్వాలని రేషను బియ్యం 35 కె.జి.లు ప్రతి చెవిటి మూగ కుటుంబాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ను దివ్యాంగులు వికలాంగులకు మూడువేల రూపాయలు నుండి 6వేల రూపాయలకు పెంచడం పై హర్షం మదనపల్లి డివిజన్ చెవిటి మూగ సంఘం హర్షం వ్యక్తం చేసింది. మదనపల్లె శాసన సభ్యులు షాజహాన్ బాషా స్వగృహం వద్ద పెన్షన్ల



పెంపును స్వాగతిస్తూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు చెప్పారు. దుశ్యాలువా పుష్పగుచ్చం అందించి సత్కరించారు. అదే విధంగా కేక్ కట్ చేసి ఎన్డీఏ ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమం లో మదనపల్లి డివిజన్ చెవిటి మూగ సంఘం గౌరవ అధ్యక్షులు జి. కృష్ణ మూర్తి,అధ్యక్షులు పి. అబ్దుల్ ఖాన్, పి మస్తాన్ వల్లి, ఎంకే భాగ్యలక్ష్మి, పి మంజుల, వి గంగిరెడ్డి, పవన్ కుమార్, పి.మంజుల, సునీత, పి. జయలక్ష్మి, డి.చంద్రకళ, యస్ . ఖుర్షిడ్ లు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయండి

### ఇసుక అక్రమ రవాణా కు పాల్పడితే చర్యలు తప్పవు
### కడప ఇన్చార్జ్ ఆర్డిఓ వెంకటపతి

సిద్ధవటం జూలై 09(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) జ్యోతి ఇసుక క్వారీని మంగళవారం కడప ఇన్చార్జి రెవిన్యూ డివిజినల్ అధికారి వెంకటపతి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక విధానం ప్రవేశపెట్టిందని లోడింగ్ ఛార్జీలు అదనపు టాక్స్ లు మాత్రమే తీసుకుంటున్నామని ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్నారని నిబంధనలకు విరుద్ధంగా పెన్నా నది పరివాహ ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మాకు అందుతున్న సమాచారం ప్రకారం నిఘా వేసి ఉంచామని ఇంచార్జ్ ఆర్డీవో వెంకటపతి అన్నారు సీసీ కెమెరాలు ఎల్లవేళలా పర్యవేక్షణలో ఉండాలని ప్రతి ఇసుక వాహనానికి రవాణా బిల్లు ఇవ్వాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలోతాసిల్దార్ మురాద్వావలీ రెవెన్యూ ఇన్స్పెక్టర్ అనురాధ, ఇంచార్జ్ మండల




విస్తరణ అధికారి లక్ష్మీ నరసయ్య ఏపిఎం వెంకటేశ్వర్లు, వీఆర్వో శ్యాంబాబు, పంచాయతీ సెక్రెటరీ విజయ్ స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కడప ఉక్కుపరిశ్రమ నిర్మాణానికి చొరవతీసుకోండి

### -రాష్ట్ర రవాణా, యువజన క్రీడలశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి వినతిపత్రంయిచ్చిన విద్యార్థి, యువజన సంఘాల నాయకులు.

కడప , చిన్న చౌక్, జులై-09-(తరణం విలేఖరి)-నూతనంగా ఏర్పడిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కడప ఉక్కుఫ్యాక్టరీ నిర్మించాలని కోరుతూ విద్యార్థి యువజన సంఘాలు ఆధ్వర్యంలో మంగళవారం కడపకువచ్చిన రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఆర్అండ్ బి అతిథి గృహంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా పిడియస్ య రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న,పిఎస్ యు రాష్ట్ర కార్యదర్శి కె. సుబ్బారాయుడు, ఏఐఎస్ బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.జయవర్ధన్ లు మాట్లాడుతూ...లక్షలాదిమందికి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే కడప ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణానికిగాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. కరువు, వలసలు,ఆత్మహత్యలకు నిలయంగాఉన్న కడప, అన్నమయ్య జిల్లాలలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణానికి శ్రీకారం చుట్టి, గాలి జనార్దన్ రెడ్డికి కట్టబెడితే అవినీతి అక్రమాల ఊబిలో కూరుకుపోయి ఫ్యాక్టరీ నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయి, అనుమతులు, కేటాయింపులు రద్దుచేయబడ్డాయన్నారు.ఆ తరువాత ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్



మోహన్ రెడ్డి తాను అధికారంలోకివచ్చిన 6 నెలల్లో పూర్తి చేస్తానని నమ్మించి అధికారంలోకి వచ్చిన ఐదు సంవత్సరాల్లో రెండుసార్లు శిలాఫలకాలువేసి యువతను మోసంచేశారన్నారు.ఎలాంటి నిర్మాణం చేపట్టకపోగా,అప్పుడు కేంద్ర ప్రభుత్వంద్వారా కూడా సాధించలేకపోయారన్నారు. ఉమ్మడి కడపజిల్లా అభివృద్ధిపట్టని వైస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రప్రజలు గుణపాఠం చెప్పారన్నారు.ఉమ్మడి కడపజిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి మీరు కడప ఉక్కుపరిశ్రమ ఏర్పాటును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు.

10.07_Thur-Tharanam 1-8.qxd 7/9/2024 7:02 PM Page 3



# ఉనికి కోసమే జగన్మోహన్ రెడ్డి ప్రజాదర్బార్

## -టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్.

కడప, చిన్న చౌక్, జులై -09-(తరణం విలేఖరి)-గడిచిన ఐదు సంవత్సరాల అధికారకాలంలో ఒక్కసారికూడా ప్రజా దర్బార్ నిర్వహించని జగన్ అధికారం కోల్పోగానే ఉనికికోసం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ పేర్కొన్నారు. ఆదివారం కడపనగరంలోని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో తిరుమలేష్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి జిల్లాప్రజల సమస్యలు గానీ, జిల్లా అభివృద్ధిగాని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అడపాదడపా జరిపే పర్యటనలలో కూడా ప్రజలను ఎవరిని దగ్గరికి రానీయకుండా పరదాలచాటున పర్యటనలు ముగించుకునేవారన్నారు. పైపెచ్చు జిల్లా పర్యటనచేసిన ప్రతిసారి ప్రతిపక్ష నాయకులను పార్టీ, ప్రజా సంఘాల నేతలను ముందస్తు అరెస్టుల పేరుతో నిర్బంధించే వారన్నారు. ఐదు సంవత్సరాల అధికారంలో ఒక్కసారి కూడా ప్రజాదర్బారు నిర్వహించని జగన్ అధికారం కోల్పోగానే కడప జిల్లా, జిల్లా ప్రజలు, సమస్యలు గుర్తుకు రావడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఐదు సంవత్సరాల అధికారంలో తన ఆదాయం, అవినీతి, ఆక్రమణలు, దౌర్జన్యాలు, దాడులమీద ఉన్నశ్రద్ధ అభివృద్ధిపైన లేనందున ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో



తెలుగుదేశం ఎన్డిఎ కూటమి అధికారం చేపట్టి నెలరోజులు కాకముందే ఇష్టానుసారంగా విమర్శలు చేయడం అతని విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. అప్పుల ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు అనిల్, జిల్లా నాయకులు ఏటూరి లోకేష్, విశ్వనాథ్, శ్రీనివాసులు, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బి సి సంక్షేమసంఘ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న కడప నాయకులు

కడప, చిన్న చౌక్, జులై -09-(తరణం విలేఖరి)-జులై 07వ తేదీ ఆదివారం తాడేపల్లిలోని రాష్ట్ర బి సి కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 26 జిల్లాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులందరూ హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ మనము ఎన్నికల సందర్భంగా మహా కూటమి కి సంపూర్ణ మద్దతు ఇవ్వడంద్వారా ప్రభుత్వ ఏర్పాటు చేయుటలో బి సి లు ప్రముఖపాత్ర పోషించడం జరిగిందని, అందువలన మన బీసీలకు నామినేటెడ్, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ అమలు చేసేవిధంగా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వము అన్నిజిల్లాలలో బి సి భవన నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.... అంతేకాకుండా ఈనెల 15 తారీకున కేశన శంకర్రావు జన్మదినాన్ని పురస్కరించుకొని అన్ని జిల్లాలలో సేవా కార్యక్రమాలు చేయాలని కార్యవర్గం తీర్మానించడం జరిగినది. రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు, యువజన అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్, సలహాదారులు బ్రహ్మానందచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కడప జిల్లా నుండి ... జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకాని త్రివిక్రమ్ యాదవ్, జిల్లా ఉ



పాధ్యక్షులు రేవల్ల మునిరత్నం గౌడ్, జిల్లా ఆర్గనైసింగ్ సెక్రటరీ మరియు వాయిద్య కళాకారుల జిల్లా అధ్యక్షులు ఎగువగడ్డ రంగయ్య, మరియు కమిటి ఉపాధ్యక్షులు సుంకర శివ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# సంక్షేమం, అభివృద్ధికి మానవీయతను జోడించిన మహనీయుడు వైయస్సార్

## -విష్ణు ప్రితమ్ రెడ్డి.



కడప, చిన్న చౌక్, జులై -09-(తరణం విలేఖరి)-ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా పనిచేసింది ఐదేళ్ల మూడు నెలలే. ఆ కొద్ది కాలంలోనే మనసుండాలే గాని ప్రజలకు ఎంతో మేలుచేయొచ్చని చేతల్లో చూపించారన్నారు కాంగ్రెస్ పార్టీ సిటీ అధ్యక్షులు విష్ణుప్రీతం రెడ్డి. వైయస్ జయంతి సందర్భంగా కడపజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన వై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, పొదుపు సంఘాల మహిళలకు పావలావడ్డీ రుణాలు, అర్హులందరికి ఇల్లువంటి విప్లవాత్మక పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు, పేదలకు పక్కాఇల్లు వంటి పథకాలతో సమగ్ర అభివృద్ధి వైపు ఎలా పరిగెత్తించవచ్చో దేశానికి చాటి చెప్పారన్నారు. మహానేత మరణించి 15 ఏళ్ళు అవుతున్నా ఇప్పటికీ ప్రజలు ఆయన మరణించారను విషయాన్ని నమ్మలేకపోతున్నారన్నారు. వైయస్సార్ అనే పదం వినగానే స్వచ్ఛమైన చిరునవ్వు మన కళ్ళముందు సాక్షాత్కరిస్తుందన్నారు. నమస్తే అక్కయ్య, నమస్తే చెల్లమ్మ, నమస్తే తమ్ముడు అని ఆప్యాయంగా పిలిచేపిలుపు మన చెవుల్లో ఎప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంటుందన్నారు. సమైక్య రాష్ట్రంలో అన్నివర్గాల అభివృద్దే ధ్యేయంగా కృషిచేసిన ఏకైక నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన పేదప్రజల్లో దైవంలా కొలువై నిలిచారన్నారు. అధికారాన్ని స్వప్రయోజనాలకు ఉపయోగించుకునే రాజకీయ నాయకులున్న రోజుల్లో వైయస్సార్ పేదప్రజల బాగుకోసం ఉపయోగించారనితెలిపారు. దళిత, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తీసుకొచ్చి ఇంజనీరింగ్, వైద్య విద్యలను అందించి అనేక మందిని ఇంజనీర్లుగా, వైద్యులుగా తీర్చిదిద్దారన్నారు. ప్రజలకు మరింత దగ్గర అయ్యేందుకు తాను రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రచ్చబండ కార్యక్రమం చేపట్టారని, ఆ కార్యక్రమానికి వెళ్తూ హెలికాప్టర్ ప్రమాదంలో తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయారని అన్నారు. ఈ వార్త విని ఎందరో అభిమానులు గుండెలు ఆగిపోయాయని, ఆయన భౌతికంగా మన మధ్యన లేకపోయినా జనహృదయాల్లో రాజన్నగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ రెవరెండ్ సామ్యూల్ బాబు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెం విజయభాస్కర్, నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య, సుజాత రెడ్డి, శ్యామలమ్మ, కదిరి ప్రసాద్ గౌడ్, మామిళ్ళ బాబు, మామిల్ల నరసింహులు, కోపూరు శ్రీనివాసులు, కోటపాటి లక్ష్మయ్య, గున్నంపాటి వెంకటరమణ, అఖిల్, మహేష్, , పిడి సంజయ్, కాంత, చిన్న కుల్లయప్ప, కె గంగాధర్, షేక్ కమల్ బాషా, సంతోషమ్మ, చాంద్ బి, విజయకుమారి, తాజ్ మహమ్మద్ మొదలగువారు పాల్గొన్నారు.

# జనసేన ఎమ్మెల్యే జయకృష్ణ కు ఘన స్వాగతం పలికిన మల్లెల కుటుంబ సభ్యులు

రాజంపేట.జూలై.9 (తరణం ప్రతినిధి) శ్రీకాకుళం జిల్లా పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సోమవారం రాత్రి రాజంపేట మాజీ కౌన్సిలర్ మల్లెల సుబ్బరాయుడు, రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మల్లెల శ్రీవాణి లను తమ నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా, మల్లెల కుటుంబ సభ్యులు, టిడిపి.జనసేన కార్యకర్తలు ఎమ్మెల్యే కి మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. మొదటిసారిగా జనసేన తరపున ఎమ్మెల్యేగా గెలిచిన నిమ్మక జయకృష్ణ ని మల్లెల సుబ్బరాయుడు, శ్రీవాణి లు పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని బాగా సద్వినియోగపరచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు మౌలా ,నాజిర్ ఖాన్,రామా శ్రీనివాసులు, రెడ్డి రాణి, టిడిపి కార్యకర్తలు తుపాకుల గోపి, ఆనంద్, గంగయ్య, రమేష్, ఈశ్వర్, బాబు, నాగరాజా, చరణ్ రాజశేఖర్ మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్ స్టేషన్ అసంపూర్తి పనులను పూర్తి చేయించండి.



కమలా పురం/జూలై9(తరణం విలేఖరి)వేంపల్లి లోని ఆర్టీసీ బస్ స్టేషన్ అసంపూర్తి పనులను పూర్తి చేయించాలని ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి కోరారు. మంగళవారము ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ జీవీ రమణ కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఉన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డిని వీరు కలిసి ఆర్టీసీ బస్ స్టేషన్ సమస్యల గురించి మంత్రికి వివరించారు. వేంపల్లి లో రూ 2.32 కోట్లతో బస్ స్టేషన్ నిర్మాణ పనులు చేపట్టారన్నారు కాంట్రాక్టర్ మొత్తం పనులు పూర్తి చేశారని ఇందులో 32 లక్షలు మిగిలిపోయింది అన్నారు వేంపల్లిలో రోడ్ల విస్తరణకు సంబంధించి బస్ స్టేషన్ ఇన్ మరియు అవుట్ ఉన్నచోట్ల కాల్వపనులు చేపట్టకుండా గుత్తేదారు వదిలిపెట్టి వెళ్లారన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ బస్టాండ్ కు సంబంధించి మిగిలి ఉన్న రూ 32 లక్షలతో బస్టాండుకు ఇన్ మరియు అవుట్ ఉన్నచోట్ల అప్రోచ్ పనులు పూర్తి చేయించి. త్వరలో మీరే బస్ స్టేషన్ ను ప్రారంభించాలని వారు మంత్రిని కోరారు ఈ మేరకు మంత్రి ఆర్ఎం కి ఫోన్ చేసి వేంపల్లి ఆర్టీసీ బస్ స్టేషన్ వద్ద ఇన్ మరియు అవుట్ ఉన్న ప్రాంతంలో అప్రోచ్ పనులు పూర్తి చేయించి త్వరితగతిన బస్ స్టేషన్ ను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని మంత్రి ఆర్ఎం నుఆదేశించారు.

# టీఎన్ఎస్ఎఫ్ కడప పార్లమెంట్ ఉపాధ్యక్షుడి నియామకం



కడప, చిన్న చౌక్, జులై-09-(తరణం విలేఖరి)-తెలుగుదేశంపార్టీ అనుబంధ విద్యార్థివిభాగం టీఎన్ఎస్ఎఫ్ కడప పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా ప్రొద్దుటూరు నియోజకవర్గం వైఎంఆర్ కాలనీకి చెందిన బిజివేముల చేతన్ కుమార్ రెడ్డిని నియమించడం జరిగింది. సోమవారం కడప నగరంలోని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లాఅధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ చేతులమీదుగా ఆయన నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ జాతీయఅధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆశీర్వాద బలంతో తెలుగుదేశంపార్టీ నాయకత్వం తరపున, విద్యార్థుల పక్షాన నిలబడి వారి సంక్షేమం,పరిరక్షణకోసం పోరాడి అండగా నిలిచేందుకు చేతన్ కుమార్ రెడ్డిని ఉపాధ్యక్షుడిగా నియమించామన్నారు. అనంతరం చేతన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలిపారు. విద్యార్థులకు అండగా ఉంటూ వారి హక్కులను కాపాడేటందుకు విద్యార్థులకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తానని తెలిపారు. నాకు అవకాశం ఇచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ , జిల్లా అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి , ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏటూరి లోకేష్, నగర అధ్యక్షుడు అనిల్, జిల్లా నాయకులు రాజేష్, విశ్వనాథ్, నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు గోవిందు, టి.ఎన్.టి.యు.సి నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కిరణ్, శరత్, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



రాజంపేట.జూలై.9 (తరణం ప్రతినిధి) దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జన్మదిన వేడుకలను సోమవారం రాజంపేట పట్టణంలోని పాత బస్టాండ్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోలి రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ లో వైయస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, మహానేత వైయస్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ పోల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కేక్ కట్చేయడం జరిగింది. అనంతరం పాత బస్టాండ్ కూడలిలో పేదలకు అల్పాహారం ఏర్పాటుచేయడం జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జోహార్ వైయస్సార్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు పోలా రమణారెడ్డి, కృష్ణారావు, విశ్వనాథరెడ్డి, సనిశెట్టి నవీన్ కుమార్, డీలర్ సుబ్బరామిరెడ్డి, మిరియాల సురేఖ, వడ్డే రమణ,భాష, మసూద్ అలీ ఖాన్, దందు గోపి, గోవిందు బాలకృష్ణ, వేణుగోపాల్ రెడ్డి,, భాస్కర్ రాజు, పెంచలయ్య,రాజు,సురేంద్ర, గురు ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలోని సమస్యలను పరిష్కరించండి

## -ఆర్ సి పి రాష్ట్రకార్యదర్శి రవిశంకర్ రెడ్డి.

కడప, చిన్న చౌక్, జులై -09-(తరణం విలేఖరి)-శిల్పారామంనందు పనిచేస్తున్న కార్మికులకు, సిబ్బంది కనీస వేతనాలకు నోచుకోవడం లేదని, వినోదకరమైన ఆటవస్తువులు మరమ్మత్తులకుకూడా నోచుకోలేదని మంగళవారం తన బృంద సభ్యులతో కలసి శిల్పారామం నందు పర్యటించినఆర్ సి పి రాష్ట్రకార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు. కడప నగరంలో ఎంతో గొప్ప వినోదం,ఆహ్లాదాన్నిపంచే శిల్పారామం కార్మికులకు కనీసవేతనాలు అందడం లేదని, శిల్పారామాన్ని పరిశుభ్రంగా ఉంచుటకు తగినంత మంది సిబ్బందికూడాలేరని ఉన్న కొద్దిమందితోనే పనులు సాగిస్తున్నారని, ఊరికి వెలుపలవున్న ప్రాంతంకనుక తేళ్లు, జర్రులు, మండ్రగబ్బలు, పాములు మొదలైన విషపురుగులు అధికంగా తిరుగుతూ ఉన్నాయని, కార్మికులందరికీ బూట్లు, గ్లౌజులు అందించాలని, శిల్పారామం ప్రధానగేటు కుడి, ఎడమల భాగాలలో 13 కెవి విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయని వాటిని తొలగించాలని ఆయన కోరారు.వారాంతపు సెలవులలో కుటుంబ సభ్యులతోకలసి ప్రశాంతతకోసం నగరప్రజలు తండోపతండాలుగా వస్తూఉంటారని వారికి ఉచితంగా ఉల్లాసాన్ని, సంతోషాన్ని కలిగించే ఊయలలు, మరికొన్ని ఆటవస్తువులు మరమ్మతులకు నోచుకోక దూరమయ్యాయని వెంటనే వాటిని బాగుచేసి అందుబాటులోకి తీసుకురావాలని, కార్మికులందరికీ సమాన హక్కులు కల్పించి సమాన వేతనాన్ని అందించాలని ఆంధ్రప్రదేశ్ శిల్పారామం బాధ్యులు మునిరావు దృష్టికి తీసుకెళ్లారు. మునిరావు



సమస్యలపై స్పందిస్తూ శిల్పారామానికి సంబంధించిన సీఈవో, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇంక నియమితులు కాలేదని త్వరలోనే సమస్యలన్నిటిని పరిష్కరించి మరింత అభివృద్ధి పరుస్తామని తెలిపారు.కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, రాయలసీమ మహిళాసంఘం జిల్లాకార్యదర్శి తస్లీమ్, నాయకులు విజయ్ కుమార్, గంగన్న, పెంచలయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణి.

## ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని వెల్లడి.

మదనపల్లి జులై 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం లో మునిసిపల్ ఉర్దూ హైస్కూల్ నందు విద్యార్థులకు నియోజక వర్గం శాసన సభ్యులు షాజహాన్ బాషా ముఖ్య అతిధిగా హాజరై పుస్తకాలను పంపిణీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్యే ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, స్థానిక నాయకులు సాదర స్వాగతం పలికి దుశ్యాలువ, పూల మాల, పుష్ప గుచ్చాలు అందించి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాల ప్రాంగణంలో కలియ తిరిగి సమస్యలను గుర్తించి, మొళిక వసతులపై ఆరా తీశారు. అలాగే మధ్యాహ్నం భోజనం నాణ్యతను మరి కోడిగుడ్లను పరిశీలించి విద్యార్థులతో రుచి గురించి అడిగి తెలుసు కున్నారు. అనంతరం పాఠశాల విద్యార్థుల కు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అన్ని రకాల వసతులను ఏర్పాటు చేస్తామని, చక్కగా చదువుకొని ఉజ్వల భవిష్యత్తు అందు కోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే బంగారు బాటలు వేయాలన్నారు. నాణ్యమైన విద్యా బోధనతో ప్రతి విద్యార్థి నుండి ఉత్తమ ఫలితాలు రాబట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు,



సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# జాతీయ బిసి చైతన్య సమితి

## రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మదనపల్లె నియోజక వర్గ అధ్యక్షులు గా సహా జీవన్ బాబు. నియామకం పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షులు బిసి. రమణ.

మదనపల్లె జులై 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పట్టణం నిమ్మనపల్లె సర్కిల్ దగ్గర మాజి సైనికుల సంఘం కార్యాలయం నందు మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ బిసి చైతన్య సమితి జాతీయ అధ్యక్షులు బిసి. రమణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మదనపల్లె పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ జి. సహ జీవన్ బాబు ను ఆంధ్రప్రదేశ్ బిసి చైతన్య సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి గాను మరియు మదనపల్లె నియోజక వర్గ అధ్యక్షులు గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు బిసి. రమణమాట్లాడుతూ కాలాలు మరినా బిసి ల భవిష్యత్తు మారడం లేదన్నారు. బిసి ల్లో చైతన్యం తీసుకు రావడానికి రాష్ట్రం నలు మూలల తిరిగి కమిటిలు వేస్తున్నామన్నారు. బిసిల లో చైతన్యం రావాలన్నారు. సహజీవన్ బాబు మాట్లాడుతూ మండల్ కమీషన్ నివేదిక అంశాలను అమలు చేయడం లేదని ఎస్సి, బీసీ వర్గీకరణ 1,2,3,4 చేపట్టలేదని, స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్ళు గడిచిన బిసిలకు ఇంకా రాలేదన్నారు. 543 పార్లమెంట్ స్థానాల్లో 52 శాతం బిసి ల జనాభా దమాషా ప్రకారం 275 స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అయితే బిసి లకు ఇప్పటికి కేవలం 42 స్థానాలు మాత్రమే కేటాయించడాన్ని ఆక్షేపించారు. ఈ సమస్య పరిష్కారానికి బీసీ కుల గణన ఒకటే మార్గం అని తెలిపారు. బిసి కుల గణన చేపట్టే



వరకు తమ పొరాటం ఆగదన్నారు. భరత దేశం లో బిసి లకు ప్రజాస్వామ్యం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది అర్జె వెంకటేష్, మునిసిపల్ కాంట్రాక్టర్ సత్య నారాయణ, మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు, టిడిపి నాయుకులు ఉమేష్, మాజీ కౌన్సిలర్ రాజ్ శ్యాం, బాబ్జి, వాల్మీకి సంఘం నాయకులు లక్ష్మినారాయణ, మే దర సంఘం నాయకులు కట్ట నారాయణ, ముస్లిం యూత్ హమీద్, సయ్యద్ లు పాల్గొన్నారు.

# డిగ్రీ స్పెషల్ కేటగిరి అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన

(విశాఖపట్నం.జూలై09,తరణం ప్రతినిధి)డాక్టర్ వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందగోరు స్పెషల్ కేటగిరి విద్యార్థులకు ధ్రువపత్రాల పరిశీలన డాక్టర్ వి.ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 8,9 మరియు 10వ తేదీలో జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.స్పెషల్ కేటగిరీలో ఎన్సిసి,స్పోర్ట్స్ , పీహెచ్,ఎక్స్ట్రా కర్కులర్ , క్యాప్ (మాజీ సైనికుల ఉద్యోగుల పిల్లలకు)మొదలగు విద్యార్థులయొక్క దృపత్రాల పరిశీలన జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.ఈ దృపత్రాలు శ్రీకాకుళం, విజయనగరం,విశాఖపట్నం, తూర్పుగోదావరి,పశ్చిమగోదావరి,జిల్లాల విద్యార్థులు అందరూ కూడా డాక్టర్ వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దృపత్రాలను పరిశీలన చేసుకోవాలని తెలియజేశారు.



# అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

## కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాజంపేట,జూలై,9 (తరణం ప్రతినిధి)అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మంగళవారం రాజంపేట మండలం సత్తుపల్లి అరుంధతి వాడలో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రంలోని సూపర్వైజర్ ను మరియు ఉద్యోగులను వివిధ విషయాలపై ప్రశ్నించారు.13 మంది పిల్లలకు గాను ముగ్గురు పిల్లలు మాత్రమే ఉండడం, మధ్యాహ్నం 12 అయినప్పటికీ భోజనాన్ని తయారు చేయకపోవడం, రిజిస్టర్ లను సవ్యంగా నిర్వహించకపోవడం పట్ల అంగన్వాడి ఉద్యోగుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయక పోవడం పట్ల ఆమెపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంపై సూపర్వైజర్ కు మరియు అంగన్వాడి కేంద్రంలో పనిచేసే ఉద్యోగులకు షోకాజు నోటీసులు జారీ చేశారు. త్వరలో ఇదే అంగన్వాడీ కేంద్రానికి మళ్ళీ వస్తానని, పూర్తిస్థాయిలో అంగన్వాడీ కేంద్రం నిర్వహించబడాలని ఆదేశించారు. అనంతరం, ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఈ విషయంపై ప్రస్తావిస్తూ ఆర్డిఓ, తాసిల్దార్లు, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో రాజంపేట ఆర్డిఓ మోహన్ రావు, రాజంపేట తాసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు :

## రేంజర్ కళావతి



సిద్ధవటం జూలై 09(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిద్ధవటం రేంజర్ కళావతి తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ కడప డిఎఫ్ఓ ఆదేశాల మేరకు సిద్దవటం రేంజ్ లో గత మూడు రోజులుగా 4 బృందాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయన్నారు. ఒక్కో బృందంలో 8 మంది ఉంటారని 40 మంది కూంబింగ్ లో పాల్గొంటున్నారన్నారు. అలాగే రాత్రి, పగలు పెట్రోలింగ్ విధులు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి ఆనవాళ్లు కనిపించలేదన్నారు.ఎర్రచందనం అక్రమ రవాణా సంబందించిన సమాచారం ఇస్తే నగదు బహుమతిని అందజేస్తామని తెలిపారు. అక్రమ రవాణాకు సంబందించిన వివరాలు తెలిపితే వారి పేర్లు గొప్యంగా ఉంచుతామని, నగదు బహుమతిని అందజేస్తామని రేంజర్ తెలిపారు.

# ప్రతిరోజు ఉచిత భోజనం

## ట్రస్టు అధినేత సోమబాబు



సిద్ధవటం జూలై 9 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) కడప చెన్నై రహదారి కనుమలోపల్లి సమీపాన వెలసిన శ్రీ ఉమాదేవి సహిత నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం వద్ద ప్రతిరోజు మధ్యాహ్నం అందరి సహకారంతో ఉచితంగా భోజనం ఏర్పాటు చేసినట్లు ఆలయ ట్రస్టు అధ్యక్షుడు సోమ బాబు తెలిపారు.ఎవరైనా కూడా దాతలు సహాయ కార్యక్రమాలు చేయదలుచుకున్నవారు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని ప్రతి ఒక్కరికి ఆకలి తీర్చడమే ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు హైవే రోడ్డుపై ప్రయాణించే వారికి వాహనాలు నిలబెట్టి అన్న ప్రసాదం పెడుతున్నామని స్వామివారి దర్శనానికివచ్చిన వారికి కూడా ఏర్పాటు చేశామని అన్నారు ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని అన్నారు

# గచ్చిబౌలి గుల్షన్ నగర్ కాలనీ, వడ్డర బస్తీలలో పర్యటించిన..కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, జూలై 09 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ కొండాపూర్ డివిజన్ పరిధిలో గల గచ్చిబౌలి గులషన్ నగర్ కాలనీ, వడ్డర బస్తీలలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానిక నాయకులతో కలసి పర్యటించారు. స్థానికంగా నెలకొన్న పలు సమస్యలు తెలుసుకొని, సంబంధిత జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూ, ఎలక్ట్రికల్ అధికారులతో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతనంగా వేసిన డ్రైనేజీ వేసిన తర్వాత మిగిలిన మట్టిని వెంటనే ఎత్తివెయ్యాలని అధికారులకు సూచించారు. కొన్ని చోట్ల వెలగకుండా ఉన్న స్ట్రీట్ లైట్లను వెంటనే మరమ్మత్తులు చెయ్యాలని సూచించారు. క్రిందకు వేలాడుతున్న ఎలక్ట్రికల్ కేబుల్ వైర్లను క్రమబద్ధికరించా లని అధికారులకు సూచించారు. రోడ్లు వేసినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులను చెయ్యాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో పాటు అబ్దుల్ కరీం, గొలుసుల రాము, వాలి ఉద్దీన్, కమర్ ఉద్దీన్, రహమతుల్లా, భద్ర, రియాజ్ ఉద్దీన్, సయ్యద్ అయాజ్, ఇమ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

# 35 సంవత్సరాలుగా ఉంటున్న పేదల ఇండ్లకు హెచ్ఎండిఏ అధికారులు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలి

## యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్.. గాదగోని రవి





శేరిలింగంపల్లి, జూలై 09 (తరణం ప్రతినిధి): శేరిలింంపల్లి నియోజకవర్గంలోనీ మియాపూర్ సర్వే నంబర్ 100 లోని ముజఫర్ అహ్మద్ నగర్ లో ఇటీవల 35 సంవత్సరాల నుండి నివాసాలు ఉంటున్న పేద ప్రజల ఇండ్లకు హెచ్ఎండిఏ అధికారులు ఇస్తున్న నోటీసులను వెంటనే ఉపసహరించుకోవాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాధగోని రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మియాపూర్ ప్రాంతంలోని ముజాఫర్ అహమ్మద్ నగర్ లో ఇటీవల హెచ్ఎండిఏ అధికారులు నోటీసులు ఇచ్చిన ఇండ్లను ఆయన పర్యటించా రు. అనంతరం బాధ్యులతో మాట్లాడుతూ..35 సంవత్సరాలుగా వివిధ జిల్లాల నుంచి పొట్ట చేత పట్టుకుని హైదరాబాద్ నగరానికి వచ్చిన వారిని అమరజీవి తాండ్ర కుమార్ చేరదీసి ఎంసిపిఐ యు పోరాటాల స్ఫూర్తితో అనేకమందికి ఇళ్ల స్థలాలు వేసుకోవడం అనేది జరిగింది. మీరు నివాసం ఉన్నప్పుడే ఈ 100 సర్వే నంబర్ లోని భూమి స్థానిక జిల్లా రాష్ట్ర కోర్టులలో ప్రభుత్వ భూమి అని ప్రజలు ఇక్కడ నివాసం ఉన్నప్పుడే తేలిందని గుర్తు చేశారు. ఇప్పటికే సంవత్సరాలుగా నివాసాలు ఉంటున్న వారికి ఆనాటి పాలక ప్రభుత్వాలతో అనేక పోరాటాలు చేయడంతో విరి నివాసాలకు ఇంటి నంబర్లు ఆర్డీవో గుర్తించిన పొజిషన్ సర్టిఫికెట్స్ అలాగే మునిసిపల్ నేటి జిహెచ్ఎంసి వారు రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కరెంటు అనేక రకాల సకల సౌకర్యాలను కల్పించిందని గుర్తు చేశారు. అనేక ప్రజా పోరాటాల వెలుగులో 30 సంవత్సరాలకు పైగా ప్రజల ఓట్లతో గెలిచిన అధికార పార్టీల మంత్రులు, ఎమ్మెల్యేలు కార్పొరేటర్లు ప్రజా ప్రతినిధులు మేం ప్రజా ఓట్లతో గెలిచాము ప్రజల కోసం పనిచేస్తున్నామని తెలియజేసి అభివృద్ధి పనులను కూడా చేశారని గుర్తు చేశారు. పేద ప్రజలు ఇక్కడ ఏళ్ల తరబడి నివాసాలు ఉన్న పరిస్థితులు అధికారులకు తెలిసినప్పటికీ 100 సర్వే నంబర్ లోని ముజాఫర్ అహమ్మద్ నగర్, స్టాలిన్ నగర్ లకు ఆనుకుని ఉన్న వందలాది ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడవలసింది పోయి బడా భూ కబ్జాదారులకు కొమ్ముకాస్తూ రావడం వలన ఇటీవల అర్ధాంతరంగా ఏర్పడి అసలైన నివాసాలు ఉంటున్న వారి వైపు హెచ్ఎండిఏ అధికారులు కన్నీరు పెట్టించడం సరైనది కాదని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా అనేక సంవత్సరాలుగా నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్న పేద ప్రజలకు హెచ్ఎండిఏ అధికారులు ఇస్తున్న నోటీసులను వెంటనే ఉ పసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నివాసాలలో ఉంటున్న వారికి ఇంటి నెంబర్లు పట్టాలిచ్చి ప్రభుత్వం చట్టబద్ధత చేయాలని ఆయన కోరినారు. ప్రభుత్వ భూములలో బడ బాబులు, భూ కబ్జాదారులు కబ్జా చేస్తున్న పట్టించుకోని అధికారులు పేద ప్రజల ఎడల సవతి తల్లి ప్రేమ చూపించి ప్రజలకు నష్టం కలిగించాలనుకుంటే రాబోయే కాలము ప్రజా పోరాటాల కాలమని దానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వం గుర్తుతెరగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య, అంగడి పుష్ప, మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, సహాయ పల్లె మురళి, మియాపూర్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు జి శివాని, గూడ లావణ్య, డి మధు సూదన్, కమిటీ సభ్యులు యండి సుల్తానా బేగం, వి అనిత, యండి రజియా బేగం, అమీనా బేగం, ఆర్ జ్యోతి, కె రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఏంసిపిఐ యు నాయకుడు ఇస్లావత్ దశరథ్ నాయక్ జన్మదిన శుభకాంక్షలు..అంగోత్ హరినాయక్



శేరిలింగంపల్లి, జూలై 09 (తరణం ప్రతినిధి): శేరిలింంపల్లి నియోజకవర్గంలోనీ మియాపూర్ నివాసం ఉండే ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, నిరంతరం ప్రజ సమస్యలపై పోరాడే మనస్తత్వం, ప్రజాసేవ కోసం, పేదల అభివృద్ధికోసం పరితపించేవాడు.స్వచ్ఛమైన స్నేహం, నిజమైన మాట, మడమతిప్పని మచ్చలేని నాయకుడు.ప్రతి ఒక్కరిని పలకరించేవాడు,అపదలో సహాయం చేయగల సత్తా ఉన్న నాయకుడు,బంజారా బిడ్డ, నిరంతరం ప్రజ సేవాలో ఉంటూ, కృషి చేస్తున్నా, ఎమ్ సిపిఐ యు మియాపూర్ కార్యదర్శి, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఇస్లావత్ దశరత్ నాయక్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూన్న అంగోతు హరినాయక్, ప్రజలు, పార్టీ నాయకురాలు, నాయకులు.

# గుల్మోహార్ పార్కులో శుద్ధ నీటి ప్లాంట్ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, గంగాధర్ రెడ్డి, కోమిరి శెట్టి సాయిబాబా, బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, జూలై 09 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ గచ్చిబౌలి డివిజన్ లో ఉన్న అన్ని పార్కులలో కెల్లా అతిపెద్ద పార్కుగా పరిగణించబడే గుల్మోహర్ పార్క్ అత్యంత సుందరమైనది, ఆహ్లాదకరమైనది. పచ్చదనంతో నిండి ఉన్న ఈ గుల్మోహార్ పార్క్ కి కాలనీ ప్రజలు ఉదయం సాయంత్రం వేళలో కొందరు సేద తీరడానికి మరికొందరు వ్యాయామం కొరకు వస్తారు. ఈ పార్క్ ని ఇంత అద్భుతంగా తీర్చిదిద్దడానికి ప్రధాన కారణం గుల్మోహార్ పార్క్ కాలనీ అధ్యక్షులు షేక్ కాసిం సార్, తన పర్యవేక్షణలో పార్క్ ని ప్రజలకి అందుబాటులో అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. హెచ్ఎస్బిసి ఆధ్వర్యంలో కాశీ విశ్వనాథం చొరవతో కాసిం సార్ అధ్యక్షతన పార్కులో శుద్ధ జల ప్లాంటును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మంచినీటి ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొమిరి శెట్టి సాయిబాబా, బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు షేక్ ఖాసిం మాట్లాడుతూ..జలమే జీవం అని అన్నారు. పార్కులో శుద్ధ జల ప్లాంట్ ఏర్పాటు అనేది ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. మనిషి జీవితకాలం సంతోషంగా ఉండాలంటే నీరు తప్పనిసరి అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ..చక్కటి కార్యక్రమానికి నన్ను పిలిచినందుకు ధన్యవాదాలు అని అన్నారు. మనిషికున్న అతి ముఖ్యమైన అవసరాలలో ప్రధానమైనది నీరు అని అన్నారు. పార్కులో శుద్ధ జల ప్లాంట్ ను ఏర్పాటు చేయడం ద్వారా హెచ్ఎస్బీసీ సంస్థకి, కాశీ విశ్వనాథంకు అభినందనలు తెలియజేశారు. కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ..మంచినీటి ప్లాంట్ ఏర్పాటు అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సాయిబాబా మాట్లాడుతూ.. మనిషి దైనందిన కార్యక్రమాలలో నీరు చాలా అవసరమైన వనరు అని అన్నారు. నీటిని వృధా చేయకుండా సరైన పద్ధతిలో వాడుకోవాలని అన్నారు. నేటి కలుషిత వాతావరణంలో శుద్ధ జలం అనేది శరీరానికి ఎంతో అవసరం, ఈ పార్కులోకి వచ్చే వారికి ఆక్సిజన్, ఆరోగ్యము, ఆనందంతో పాటు ఇది మరో అదనపు వనరు అని అన్నారు. ఈ బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..గుల్మోహర్ పార్కులో అన్ని వయసుల వారు ఆడుకోవడానికి, వ్యాయామం చేయడానికి, సేద తీరడానికి, చక్కటి ఆక్సిజన్ ను పీల్చడానికి, ప్రకృతిని ఆస్వాదించడానికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇలాంటి ప్రదేశంలో శుద్ధ జల ప్లాంట్ ఏర్పాటు అనేది పార్క్ కి వచ్చే ప్రజలకి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయిబాబా, షేక్ ఖాసిం, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, బేరి రామచందర్ యాదవ్, రాయుడు, కాశీ విశ్వనాథం, గుల్మోహన్ పార్క్ అసోసియేషన్ సభ్యులు, మహిళాలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జగన్నాథ రథయాత్ర వేడుకల్లో పాల్గొన్న..భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, జూలై 09 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి బిహెచ్ఇఎల్ ఓల్డ్ ఎమ్ఐజి లో శ్రీ రామాలయం నుండి శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు నిర్వహించారు. కన్నుల పండుగగా నిర్వహించిన ఈ ఉత్సవాల్లో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్..ఆ జగన్నాథుని రథోత్సవంలో పాల్గొని, దర్శించుకుని, ఈ నేల మీద నివసించే సకలకోటి జీవరాశి సంతోషంగా జీవించాలని వేడుకొన్నారు. ఈ జగన్నాథుని రథయాత్రలో వివిధ దేవుళ్ళ వేషాధారణలో చిన్నారులు, దేవుని పాటల ఆటలతో భక్తులు, మంత్రోచ్ఛారణతో బ్రాహ్మణులు, అట్టహాసంగా బాణసంచారాలతో యువతి యువకులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉత్సాహంగా ఈ వేడుకలను నిర్వహించా రన్నారు. సంస్కృతికి సంప్రదాయానికి అద్దం పట్టే విధంగా ఈ రథయాత్ర వేడుకలు జరిగాయని అన్నారు. ఎంతో శోభాయమానంగా జరిగిన ఈ రథయాత్ర వేడుకల్లో నేతాజీనగర్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, పెద్దరాజుల మధు, తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీనగర్ కాలనీలో పలు సమస్యలపై ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, గంగాధర్ రెడ్డి సాయిబాబా లకు వినతి పత్రం అందజేసిన కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



శేరిలింగపల్లి, జూలై 09 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ గచ్చిబౌలి డివిజన్ లో గల్ నేతాజీనగర్ లో సమస్యల నేతాజీనగర్ నుండి నల్లగండ్లకు రహదారి పునరుద్ధరణ, కాలనీలో పలు చోట్ల సిసి రోడ్ల నిర్మాణం, కాలనీలో పలుచోట్ల డ్రైనేజీ పైప్ లైన్ల నిర్మాణం. పై సమస్య లపై నేతాజీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, సమస్యలు పరిష్కరించా లని వినతి పత్రం అందజేయ డం జరిగింది. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..నేతాజీనగర్ కాలనీలో శ్రామికులు, కార్మికులు అధికంగా ఉన్నారు. వారు ప్రతి రోజు నల్లగండ్ల చెరువు కట్టమీద నుండి నల్లగండ్ల, పరిసర ప్రాంతాలకు వెళ్లి తమ పనులను ఉపాధిని చూసుకుంటున్నారు. కానీ నల్లగండ్ల చెరువు కట్ట సుందరీ కరణ లో భాగంగా కట్టమీద వాకింగ్ ట్రాక్ నిర్మాణం జరుగుతుంది. కాలనీ ప్రజలు వెళ్లడానికి రోడ్డు మార్గం లేకుండా పోయిందని, కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నాయకులకు తెలియజేశారు. నేతాజీనగర్ నుండి నల్లగండ్ల వరకు రహదారి నిర్మాణంను త్వరితగతిన పునరుద్ధరించా లని నాయకులకు వినతి పత్రం అందజేశారు. అలాగే కాలనీలో పలు ప్రాంతాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ పైప్ లైన్లు వేయాలని, నేతాజీనగర్ కాలనీలో డ్రైనేజీ పైప్ లైన్ల నిర్మాణం త్వరితగతిన పనులు పూర్తి చేసి కాలనీ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యేకు కార్పొరేటర్ కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గుల్మోహన్ పార్క్ కాలనీ అధ్యక్షులు షేక్ ఖాసిం, నేతాజీనగర్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, కే నరసింహ యాదవ్, మౌలాన, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

10.07_Thur-Tharanam 1-8.qxd 7/9/2024 7:02 PM Page 6



## తెలంగాణ మంత్రి సీతక్కకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఎమ్మెల్యే బొజ్జు



ఖానాపూర్ జులై 9(తరణం బ్యూరో )తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ,రూరల్ డెవలప్మెంట్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ మతి దనసరి అనసూయ (సీతక్క) జన్మదిన సందర్భంగాఇటీవల కాంగ్రెస్ లొ చేరిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ మంత్రి కార్యాలయంలో జరిగిన జన్మదిన కార్యక్రమంలో పాల్గొని మంత్రి సీతక్క కి జన్మదిన శుభకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సత్తు మల్లేష్ తదితరులు ఉన్నారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి



నిర్మల్ జులై 9(తరణం బ్యూరో ) నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యములో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీమతి దనసారి అనసూయ(సీతక్క) జన్మదినం సందర్భముగా వృద్ధాశ్రమంలోమంగళవారం పండ్లు,బ్రెడ్లు పంపిణి జరిగింది. ఈ కార్యక్రమములో నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి అల్లూరి కృష్ణవేణి నిర్మల్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వాసవి,నిర్మల్ బ్లాక్ అధ్యక్షురాలు లక్ష్మి, సోన్ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు రేఖ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు



ఖానాపూర్ జులై 9(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల నుండి ప్రజా పోరాటం ద్వారా రాజకీయాల్లోకి వచ్చి సామాన్యుల కష్టాల పట్ల పూర్తి స్థాయిలో అవగహన కలిగిన నేత గా ఎదిగి రాష్ట్ర మంత్రిగా సీతక్క పదోన్నతి పొందారని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అదక్షులు దోనికేని దయనంద్,మున్సిపల్ చైర్మన్ రాజూరా సత్యం,జనరల్ సెక్రెటరీ శబ్బీర్ పాషా, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్,మైనార్టీ మండల మరియు పట్టణ అధ్యక్షులు సలీం ఖాన్,షౌకత్ పాషా, సినియర్ నాయకులు ఆమనుల్లా ఖాన్,మడిగేల గంగాధర్,పుప్పాల శంకర్,శేషాద్రి,అద్వల శంకర్, మీర్జా బేగ్, తార,మదిరే సత్యనారాయణ,అజీజ్,షేక్ జహీర్,యూనిస్,శారు ఖాన్,నేరేళ్ల సత్యనారాయణ,ద్యావతి రాజేశ్వర్,చరణ్,నిట్ట రవి,తదితరులు పాల్గొన్నారు

## 12న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ తాసిల్దార్ మామిడి శివరాజ్ వెల్లడి

ఖానాపూర్ జులై 9(తరణం బ్యూరో ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున బదుగు బలహీన మైనారిటీ మహిళలకు చెందిన ఖానాపూర్ మండలంలో మంజూరైన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు ఇ నెల 12న అందజేస్తున్నట్లు తాసిల్దార్ మామిడి శివరాజు తెలిపారు స్థానిక ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందనిఅన్నారు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు మంజూరి అయిన లబ్ధిదారులు చెక్కులు పొందాలని తాసిల్దార్ మామిడి శివరాజ్ డిప్యూటీ తాసిల్దార్ మంజుల వివరించారు

## పార్కు స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి. .బాలమురళీ కృష్ణ



పఠాన్ చేరు, జూలై 09 ( తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని చక్రపురి కాలనీ లోని పార్కు స్థలాన్ని కబ్జా చేసి ఇండ్ల నిర్మాణాలను చేపట్టుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాల మురళీ కృష్ణ (చిన్న ముదిరాజ్) మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొందరు ప్రయివేట్ వ్యక్తులు పార్కు స్థలాన్ని కబ్జా చేసి ఇతరులకు యథేచ్ఛగా విక్రయిస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు చూసీ చూడనట్లుగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. కబ్జాదారు లపై వెంటనే చర్యలు తీసుకొని పార్కు స్థలాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ పాఠశాలలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ రాజూరా సత్యం



ఖానాపూర్ జులై 9(తరణం బ్యూరో )ఖానాపూర్ పట్టణం 11వ వార్డు రాజీవ్ నగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలసి ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం మొక్కలు నాటారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుతూ అవి పెరిగే ల చూడాలని మన ఇంటి పరిసర ప్రాంతాలలో ప్రభుత్వం, ప్రైవేటు కార్యాలయాలలో మొక్కలను నాటాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల టీచర్ గేయలత అంగన్వాడి టీచర్ విజయ లక్ష్మి పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## స్వర్గీయ వైఎస్ఆర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన..బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, జూలై 09 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ గచ్చిబౌలి డివిజన్ లో గల గుల్మొహర్ పార్క్ కమాన్ ఎదురుగా, ఎన్ ఎన్ రెడ్డి మెన్స్ టెక్స్ టైల్స్ అండ్ బోటిక్ షాప్ లో ప్రొప్రైటర్ కుశల సింహారెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెండు తెలుగు రాష్ట్రాల బీసీ ఐక్యవేదిక చైర్మన్ భేరి రామచందర్ యాదవ్ వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారన్నారు. బీద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సేవలు అందించిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. వారు పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా ఎంతో మంది ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగినారు. చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించినారు, గురుకుల విద్య వ్యవస్థని అభివృద్ధి పరిచినార, ఉచిత విద్య, ఉచిత వైద్యము, 108 సేవలు ఆరోగ్యశ్రీ పథకాలు ఎన్నో గొప్ప పథకాలు తెచ్చి పేదవాళ్లకు అందుబాటులోకి ఇచ్చిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. వారి అడుగుజాడల్లో ఇప్పుడున్న ప్రభుత్వాలు రెండు తెలుగుదేశం సీఎం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చదువుకున్న విద్యార్థులకు ఫీజు రీయిర్మెంట్ ఇవ్వాలి మరి అదే విధంగా చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించాలి ఉచిత విద్య ఉచిత వైద్యం అందరికీ అందే విధంగా చూడాలని కోరారు.



వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగించాలని ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శ్రీనివాస్, కే నరసింహ యాదవ్, రాయుడు, సురేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నర్సింగరావు, మౌలానా, మహమ్మద్ మియా, కుమార్, బాలరాజ్ సాగర్, భరత్, గప్చుప్ బండి సతీష్, వినయ్ రెడ్డి, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు నేర్వేర్చాలిబీజేపీ

### వినతి పత్రం




ఖానాపూర్ జులై 9(తరణం బ్యూరో )ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక రైతులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ మండల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం సమర్పించారు వినతి పత్రం స్వీకరించిన డిప్యూటీ తాసిల్దార్ మంజుల జిల్లా కలెక్టర్కు నివేదిస్తామని అన్నారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు టేకు ప్రకాష్, పట్టణఅధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పెద్ది రమేష్ కొండవీటి రమేష్ దాసరి శ్రీనివాస్ సీనియర్ నాయకులు ప్రొద్దుటూరు గోపాల్ రెడ్డి ఏనుగందుల రవి నరేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కడెం హరిత రిసార్ట్ లో మంత్రి ధనసరి సీతక్క జన్మదినం



%ఖానాపూర్( కడం )జులై 9(తరణం బ్యూరో ) కడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి కడం రిసార్ట్ లోఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కడెం మండల ప్రజా పరిషత్ తాజా మాజీ అధ్యక్షులు అలెగ్జాండర్ ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం వైస్ చైర్మన్ కావలి సంతోష్ కౌన్సిలర్ నాయకులు పరిమి సురేష్ కడెం మండల నాయకులు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, కిసాన్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రమేష్ వర్మ ,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు శంకర్, నాయకులు రమేష్ రావు, నరేందర్ రెడ్డి, గొల్ల వెంకటేష్, భూషణ్ బొడ్డు గంగన్న, జొన్నల చంద్ర శేఖర్, వాజీద్ ఖాన్, రమేష్, లక్ష్మన్, బబ్లు రఫిక్ ,లచ్చన్న, సలీమ్, దేవందర్ గౌడ్, రహీమ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు చార్జి జిల్లా మంత్రిగా సీతక్క ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి పాటుపడుతూ కడం ప్రాజెక్టుకు టూరిజం శాఖ ద్వారా వన్నె తేవాలని కోరారు

## ఉపాధి హామీ కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలి

### జిల్లా రాష్ట్ర సంఘ కార్యదర్శి ఎల్ ఆర్ ఉపాలి



నిర్మల్ జులై 9(తరణం బ్యూరో ) నిర్మల్ జిల్లాలోని వివిధ మండలాల్లో గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు బుల్లి డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నిర్మల్ జిల్లా కార్యదర్శి ఏఆర్ ఉ పాలి ప్రకటనలో డిమాండ్ చేశారు కార్మికులకు వంద రోజులు ఉపాధి కూలీ కల్పించకపోగా చేసిన రోజులకు కూడా కూలి చెల్లించకపోవడం శోచనీయమని అన్నారు ఈ విషయంలో జిల్లా కలెక్టర్ వెంటనే చర్య తీసుకొని కూలి డబ్బులు మంజూరు చేయాలని లేనియెడల రైతు కూలి సంఘం తరఫున ఆందోళన కార్యక్రమం చేపడతామనిఏ ఆర్ ఉ పాలి డిమాండ్ చేశారు

# మురుగు ఇలా.. వెళ్లేదెలా?







నెల్లూరు జూలై 9(తరణం బ్యూరో )గూడూరు రెండోవ పట్టణంలో గాంధీ నగర్ రోడ్డు పక్క మురుగునీటి కాలువ పూడి మురుగు నీరు రోడ్డుపై చేరుతోంది. దీంతో దుర్వాసన వస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.. ఇంకనైనా ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

# కుళ్లిన వ్యర్థాలతో వ్యాధుల భయం





నెల్లూరు జూలై 9(తరణం బ్యూరో )గూడూరు రెండోవ పట్టణంలోని కంద్రి, కొండగుంట రోడ్డు సమీపంలో రోడ్డు పక్కన చెత్త వ్యర్థాలు వేస్తుండటంతో ఈ ప్రాంతంలో నివాసం ఉన్నవారు దుర్గంధం భరించలేక అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయాల్లో వ్యర్థాలు, కుళ్లిన కూరగాయలు తెచ్చి రహదారి పక్కనే వేయడంతో స్థానికులు వ్యాధుల బారిన పడుతున్నారు. గూడూరు మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ కమిషనర్ స్పందించి అక్కడ చెత్త కుండి ఏర్పాటు చేసి వ్యర్థాపదార్థాలు చెత్తకుండీలో వేసే విధంగా చూడాలని స్థానికులు కోరారు.

# అన్నదాత అవస్థ చూసి చలించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్

-రైతన్నను ఆదుకోవాలని అధికారులకు ఆదేశాలు
-మూడు గంటల్లోనే సమస్యను పరిష్కరించిన అధికారులు
-మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో రైతు సమస్య పరిష్కారం
-మంత్రి గొట్టిపాటికి కృతజ్ఞతలు తెలిపిన రైతు



ఖాజీపేట జులై 09 (తరణం విలేకరి)కడప జిల్లా ఖాజీపేట మండలం నాగసాని పల్లెలో అబ్బయ్య అనే రైతు పొలంలో విద్యుత్ తీగలు నేలను తాకుతుండేవి. గత కొంత కాలంగా రైతు తాను పడుతున్న ఇబ్బందులను పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లిన సమస్య పరిష్కారం కాలేదు. ఇటీవల వర్షాలు పడడంతో దుక్కి దున్నుకోవాలిని రైతు అబ్బయ్య భావించారు. ఈక్రమంలో పొలంలో అడ్డుగా ఉన్న విద్యుత్ తీగలను కుటుంబ సభ్యుల సాయంతో పట్టుకునేలా చూసుకొని దున్నుకున్నారు . దీనికి సంబంధించి ఫోటో ఏపీ విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కంటపడింది. మంత్రిరైతన్న ఇబ్బంది చూసిందే తడవుగా స్థానికంగా ఉ ండే అధికారులకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన అబ్బయ్య పొలంలో స్తంభం ఏర్పాటు చేశారు. ఏళ్ల తరబడి పరిష్కారం కానీ సమస్య మంత్రి ఆదేశాలు అందిన కేవలం మూడు గంటల్లోనే పరిష్కారం అయ్యింది. మంత్రి గొట్టిపాటి రవి కుమార్ చూపించిన చొరవను చూసి రైతన్న ఆనందం వ్యక్తం చేశారు. మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎపి ఐటి మంత్రి నారా లోకేష్ ను కలసిన రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు టి.సుదర్శన్ రెడ్డి.



మదనపల్లి జులై 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తంబళ్లపల్లి నియోజకవర్గం లో పార్టీ కోసం కష్టపడిన వారిని జయచంద్రారెడ్డి పక్కన పెడుతున్నారని రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు టి.సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని లో ఐటి మంత్రి నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొన్నారు. ఇందులో భాగంగా నియోజక వర్గం లో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. తంబళ్లపల్లి టీడీపీ ఇంఛార్జ్ అనుసరి స్తున్న విధానాల తో పార్టీకి తీవ్ర నష్టం జరగడం తో పాటు పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన వారికి ఎలాంటి గుర్తింపు ఇవ్వలేదని మంత్రి కి చెప్పడం జరిగిందన్నారు. నియోజక వర్గంలో నెలకొన్న పరిస్థితులను అధిష్టానం పరిగణ లోకి తీసుకొని చక్కదిద్దడం తో పాటు పార్టీ కోసం అంకిత భావం తో సేవలు అందించిన వారికి గౌరవం, గుర్తింపు ఇవ్వాలని కోరడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం తెలుగు దేశం పార్టీ నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరడం జరిగిందన్నారు. పార్టీ ఇంచార్జ్ దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి నిస్వార్థం గా తెలుగు దేశం పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్న వారిని కాదని తంబళ్లపల్లి నియోజకవర్గం అంగళ్ళు, మొలకల చెరువు సంఘటల్లో ప్రమేయం వున్న వారికి ప్రాధాన్యత ఇస్తూ, అందలం ఎక్కిస్తున్నారని తెలియ జేయడం జరిగిందని వెల్లడించారు. మంత్రి లోకేష్ అన్ని విషయాలను సావదానంగా విని నియోజక వర్గంలో అన్ని సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి తీవ్ర నష్టం కలిగిస్తున్న ఇంచార్జి ని మార్చే అంశాన్ని పరిశీలించాలని కోరడం జరిగిందన్నారు.

# వెంకటాచలం మండలంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ పర్యటన...

## వడ్డీపాలెం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన. .కలెక్టర్ ఆనంద్









నెల్లూరు, జూలై 9(తరణం బ్యూరో )వెంకటాచలం మండలంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆనంద్ పర్యటించారు. వెంకటాచలంలోని అంగన్వాడి కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రం, చెముడుగుంటలోని జిల్లా పరిషత్ హైస్కూల్, జిల్లా సైన్స్ మ్యూజియాన్ని కలెక్టర్ పరిశీలించారు. తొలుత అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, చిన్నారుల హాజరు, మెనూ, చిన్నారుల ఆరోగ్య వివరాలను అంగన్వాడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించి రుచి చూశారు. పిల్లల బరువు, ఎత్తు మొదలైన వివరాలు తెలుసుకున్నారు. హాజరు పట్టిక, పలు రిజిస్టర్లను, యాప్లలో నమోదు చేస్తున్న చిన్నారుల వివరాలను కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అన్ని నిబంధనలు పాటిస్తూ, చిన్నారులను మంచిగా చూసుకోవాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. తాను జిల్లాలో నూతనంగా బాధ్యతలు చేపట్టానని, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించడంతోపాటు, తాను కూడా పలు విషయాలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు చెప్పారు. ఈ అంగన్వాడి కేంద్రం పనితీరు చాలా బాగుందని కలెక్టర్ పేర్కొన్నారు. చిన్నారుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడమే ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు.సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఓపి, క్యాజువాలిటీ, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై రోగులతో మాట్లాడారు. ఆస్పత్రికి సంబంధించిన పలు విషయాలను వైద్యులు కలెక్టర్ కు వివరించారు. వైద్య సేవల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు.చెముడుగుంట జిల్లా పరిషత్ హైస్కూల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ రుచి చూశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, భోజనం రుచిగా ఉందా అనే వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించిన నోట్ పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న కిట్లు అందరికీ అందాయా అని అధికారులను అడిగారు. బ్యాగులు తప్ప మిగిలిన అన్ని సామగ్రి విద్యార్థులకు అందించామని హెచ్ఎం అరుణ తెలిపారు. చెముడుగుంటలోని జిల్లా సైన్స్ మ్యూజియాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులందరినీ మ్యూజియానికి తీసుకొచ్చి వారికి సైన్స్ పరమైన అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని ప్రైవేటు విద్యాసంస్థలకు కొంత మొత్తం నగదు నిర్దేశించి మెంబర్ షిప్ ఇవ్వాలని, తద్వారా విద్యార్థుల వద్ద ఎటువంటి రుసుము వసూలు చేయకుండా ఉచితంగా సైన్స్ మ్యూజియానికి అనుమతించవచ్చని సూచించారు. విద్యార్థులందరూ ఆకట్టుకునేలా మ్యూజియంలో సైన్స్ ప్రదర్శనలు ఏర్పాటు చేయాలన్నారు.కలెక్టర్ వెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనా సుజన్, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, డిఈవో రామారావు, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం అరుణ, మెడికల్ ఆఫీసర్ వేదవల్లి వాణిశ్రీ, సిడిపిఓ విజయలక్ష్మి, సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్ ప్రశాంతి తదితరులు ఉన్నారు.

# ఉచిత ఇసుక విధానంతో ఊపందుకున్న భవన నిర్మాణరంగం

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట.జూలై. 9 (తరణం ప్రతినిధి) తెలుగుదేశం,ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న ఉచిత ఇసుక విధానంతో భవన నిర్మాణరంగం తిరిగి ఊపొందుకున్నదని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజుఅన్నారు. మంగళవారం రాజంపేట టిడిపి పార్లమెంటు కార్యాలయంలో ఉచిత ఇసుక విధానం అమలులోకి వచ్చిన సందర్భంగా భవన నిర్మాణ కార్మికులతో కలిసి చమర్తి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో భవన నిర్మాణ కార్మికులకు, ప్రజలకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ లు అధికారం చేపట్టగానే భవన నిర్మాణ కార్మికులకు, పేద ప్రజలకు ఉచిత ఇసుకను అమలు చేయడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ లు పదవి బాధ్యతలు చేపట్టిన నెల రోజుల్లోనే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయడం హర్షనీయమన్నారు. వైకాపా పరిపాలనలో జగన్మోహన్ రెడ్డి అడ్డగోలు విధానాల వలన, సామాన్య మధ్యతరగతి ప్రజలు ఇసుక కొనలేని స్థితికి చేరి తద్వారా అన్ని రంగాలు కుదేలయ్యాయన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానే అధికారంలోకి వచ్చిన ఒక్క మాసంలోని ఉచిత ఇసుకను ప్రజలకు అందించడం హర్ష నీయమన్నారు.భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ ఇసుక లభించక గత ఐదేళ్లలో తమంత దుర్భర జీవితాలు అనుభవించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఉచిత ఇసుక విధానంతో తిరిగి మా కుటుంబాలలో వెలుగులు నిండుకున్నాయని ఈ సందర్భంగా చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ రోడ్డు రవాణా రాష్ట్ర డైరెక్టర్ గుల్జార్ భాష,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పార్లమెంట్ అధికార ప్రతినిధి అమ్మినేని అజయ్ కుమార్,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి అబు బకర్,రాజంపేట మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్కే కరీమ్, శవనవారి పల్లి సర్పంచ్ కోటయ్య నాయుడు,సీనియర్ నాయకులు జీ,వి సుబ్బరాజు,తెలుగు యువత పార్లమెంట్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు,హస్తివారి పల్లె రామ్మోహన్ రాజు,ఒంటిమిట్ట శివారెడ్డి,బోడిచెర్ల శ్రీనివాసులు, మైనారిటీ నాయకులు రంతూ, మల్లికార్జున,సాలాబాదు చౌడయ్య,లక్ష్మీ రెడ్డి,మౌలాలి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాసేవే పరమార్థంగా.. ప్రభుత్వం నడుస్తోంది..!

## -రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
## -జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద అధ్యక్షతన.. వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి జడ్పి సర్వసభ్య సమావేశం
## -జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తోపాటు వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల జేసిలు హాజరు




కడప, జూలై 09( తరణం బ్యూరో ) ప్రజాసేవే పరమార్థంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసమే అని అంకిత భావంతో పనిచేస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.మంగళవారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది. రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజ సేవకే అంకితమైందని, ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రతి స్థానిక సమస్యను తీర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని అన్నారు. ప్రజలకు సేవ చేసేందుకే ప్రభుత్వం నడుస్తోందని, నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు మేలు చేసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రిగా అధికారాన్ని చేపట్టారని అన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పలనులకు సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల పెండింగ్ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వంలో చేపట్టి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న పనుల వివరాలను.. రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామన్నారు. గత ప్రభుత్వంలో పెండింగులో ఉన్న విద్యార్థుల రీయింబర్స్మెంట్ మొత్తాన్ని చెల్లించేందుకు చర్యలు చేపడుతామన్నారు. తమ ప్రభుత్వం భవిభారత పౌరులైన విద్యార్థుల అభివృద్ధికి ఆటంకం కాదని,ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారులతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యంతో పనిచేయాలన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను జిల్లా యంత్రాంగం పరిధిలో లేనివాటిని.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన సమస్యలను సంబందిత శాఖల అధికారులు బాధ్యతగా తీసుకుని పరిష్కారం చూపాలన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వై ఎస్సార్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శవంతమైన జిల్లాగా నిలపాలని కోరారు.**వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ...** సర్వసభ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలని పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలపై అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పలువురు జడ్పిటిసి, ఎంపిటిసి లు లేవనెత్తిన పలు అంశాలకు వచ్చే జెడ్పి సర్వసభ్య సమావేశం నాటికి పరిష్కారాలు చూపుతూ 100 శాతం ఫలితాలని సాధించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రోటోకాల్ నిబంధనలు పాటిస్తేనే.. వ్యవస్థ పటిష్టంగా ఉ ంటుందన్నారు. అధికారులు సమస్యలపై దృష్టి సారించి.. పరిష్కార మార్గాలు వెతకాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. సమావేశంలో తొలుత జెడ్పీ చైర్ పర్సన్ జేష్టాడి శారద మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వైయస్సార్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా, రూపొందించడానికి జిల్లా ప్రజాపరిషత్ అధికార యంత్రాంగం, ప్రజా పరిషత్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమిష్టి కృషితో ముందుకెళతామన్నారు. అంతేకాకుండా.. అన్నమయ్య జిల్లాలో.. శాఖల వారీగా అన్ని రకాల అభివృద్ధి పథకాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా ఉమ్మడి జిల్లాల పరిషత్ పరిధిలో అన్ని రకాల అభివృద్ధి కార్యాచరణ జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజల చెంతకు చేర్చడంలో.. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, కార్యదీక్షతో, చిత్త శుద్ధితో పనిచేయాలని ఆమె కోరారు. అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించారు **వ్యవసాయ శాఖ జిల్లా విభాగం**..వై.యస్.ఆర్ జిల్లా 36 మండలాల్లో 2023-24 సంవత్సరానికి సంబంధించి వార్షిక వర్షపాతం 669 మీ.మీ. కాగా.. సాధారణ వర్షపాతం 512.2 మీ.మీ.తో -21.9% తక్కువగా నమోదైనది. 2022-23 రబీలో వివిధ రకాల పంటల సాధారణ విస్తీర్ణం 148820 హెక్టార్లు కాగా 132871 హెక్టార్లతో 89.28% సాగుబడిని నమోదు చేయడం జరిగినది అని ప్రస్తుతం 2024 ఖరీఫ్ కు సంబంధించి.. జిల్లాకు 5323 క్వింటాల్లు పచ్చిరొట్ట, విత్తనాలు, 5849 క్వింటాళ్ల వేరుశనగ, 560 క్వింటాళ్ల కందులు, 490 క్వింటాల్లు మినుములు, 30 క్వింటాల్లు పెసలు, నువ్వులు 0.34 క్వింటాల్లు చొప్పున.. మొత్తము 12252 క్వింటాల్ల విత్తనాలు ల్ సబ్సిడీ ద్వారా జిల్లా రైతులకు మంజూరు చేయడమైనది. ప్రస్తుతము వేరుశనగ మరియు పచ్చి రొట్ట విత్తనాలు కావలసిన రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సాగుతోంది అని జిల్లాలో 2023 డిసెంబర్ నెల నందు మిచౌంగ్ తూఫాను వలన కురిసిన వర్షాలకు 4275.488 హెక్టార్లలో 7521 మందికి రైతులకు పంటనష్టం జరిగినట్లు, ఇందుకు గాను 701.926 లక్షలు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా, ప్రభుత్వం వారు 10.05.2024 వ తేదీన రైతుల ఖాతాలకు పంట నష్ట పరిహారాన్ని జామచేయటం జరిగినది..జిల్లా వ్యాప్తంగా ఉన్న 432 రైతు భరోసా



కేంద్రాలలో 2024-25 సం.ఎ కి సంబంధించి.. 1,260 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నవి. అలాగే సబ్సిడీ ద్వారా 12,252 క్వింటాల్ల విత్తనాలు రైతులకు అందించుటకు మంజూరయ్యాయి. రైతు భరోసా కేంద్రాలలో ఈ-క్రాప్ చేయడం జరుగుతుంది. జిల్లా వ్యవసాయ సలహా మండలి ఆధ్వర్యంలో పంటల విస్తీర్ణం, పంటల మార్పిడి రైతుల ఆదాయం పెంచుటకు తగిన సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు.**ఉద్యాన శాఖ**..ఉద్యాన పంటల సాగులో వై.యస్.ఆర్. కడప జిల్లాకు ప్రత్యేకమైన గుర్తింపు వుంది. జిల్లాలో దీని, అరటి మామిడి, నిమ్మ, బొప్పాయి, పసువు, కేపి ఉల్లి, టమోట, ఖర్బూజ, కూరగాయలు తమలపాకులతో పాటు మొత్తం 25 రకాల ఉద్యాన పంటలు వాణిజ్య పరంగా 64,288 వేల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేస్తూ ప్రతి ఏటా 16,92 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి చేయడం జరుగుతున్నదని అని అన్నారు.2024-25 సంవత్సరములో ఉద్యాన సమగ్రాభివృద్ధి పథకం మరియు రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకం రూ.6.69 కోట్ల ఆర్థిక ప్రణాళికతో ఉద్యాన రైతులకు చేయూతనివ్వడం కొరకు వివిధ పథకములు అమలు అమలుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని అన్నారు.ఎ**పశు సంవర్ధక శాఖ**..2022-23 ఆర్థిక సంవత్సరము నకు గాను రూ.12.10 కోట్ల వ్యయమును 7562 పశవులు చనిపోయినందుకు వై.యస్.ఆర్. పశు నష్ట పరిహార పథకం ద్వారా 7102 రైతులకు లబ్ధి కోసమే రూ. 11 కోట్ల మేరా బిల్లులు సమర్పించడం జరిగిందని అన్నారు.ఎజిల్లా **వైద్య ఆరోగ్యశాఖ**..జిల్లాలో మొత్తం 51 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 387 ఉప ఆరోగ్య కేంద్రాలు, 24 గంటలు పని చేసే 30 పట్టణ ఆరోగ్యకేంద్రాలు, 8 సీమాంక్ ఆసుపత్రులు, 7 సిహెచ్ సీలు, ఒక జిల్లా వైద్య కేంద్రం, 1 ప్రాంతీయ (ఏరియా) వైద్యశాలలు, రెండు వైద్య కళాశాలలు, 2 ప్రభుత్వ సర్వజన వైద్యశాల ద్వారా వైద్య సేవలు అందుతున్నాయి. అలాగే.. 2389 అంగన్వాడీ కేంద్రాల ద్వారా.. చిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలకు వైద్య ఆరోగ్య సేవలతో పాటు పౌష్టికాహారం అందుతున్నాయన్నారు. మిగతా అన్ని వయస్సుల వారికి.. జిల్లా ఇతర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా.. ఉచిత వైద్యం అందించడం జరుగుతోందన్నారు. జననీ సురక్ష పథకం లో భాగంగా బాలింతలకు అర్బన్ లో 600 రూపాయలు గ్రామాల్లో 1000 నగదును వారికి అందజేయడం జరుగుతొంది అని అన్నారు.ఎ

**విద్యా శాఖ**..జిల్లాలో మొత్తం 2845 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 3,32,224 మంది విద్యార్థులు చదువుతున్నట్లు తెలిపారు. “జగనన్న గోరుముద్ద” పథకం ద్వారా జిల్లలో 2022 పాఠశాలల్లో 1,34,472 మంది విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం జరిగిందన్నారు. “అమ్మబడి” పథకం ద్వారా 2022-23 సంవత్సరానికి అర్హత కలిగిన 3,18,555 మంది తల్లుల ఖాతాల్లో రూ.270.30 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను.. పదో తరగతిలో 92.10% ఉత్తీర్ణతతో వైఎస్ఆర్ జిల్లా.. రాష్ట్రంలో 4వ స్థానంలో నిలిచింది. వైఎస్ఆర్ జిల్లా నందు మొత్తం 31 పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం సీబీఎస్సీ విద్యా విధానం అమలవుతోంది అని అన్నారు.**ఎమహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ**..సమగ్ర శిశు అభివృద్ధి పథకం ద్వారా.. జిల్లాలో 13 ఐసీడీఎస్ ప్రాజెక్టుల ద్వారా.. గ్రామస్థాయిలో 2212 ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు, 177 మినీ అంగన్వాడీ కేంద్రాలు.. మొత్తం 2389 కేంద్రాలు పనిచేస్తున్నాయి. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ ద్వారా మాత, శిశు మరణాలను తగ్గించడం లక్ష్యంతో బాలింతలకు పిల్లలకు సంపూర్ణ భోజనం ఇవ్వడం జరుగుతుందన్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ, వైఎస్ఆర్ సంపూర్ణ కిట్ లో భాగంగా 13202 మంది గర్భిణులకు, 11220 మంది బాలింతలకు వైయస్ఆర్ సంపూర్ణ కిట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న మొత్తం 2389 అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతోందని అన్నారు.సఖి దిశా సెంటర్ల ద్వారా సమాజంలో మహిళలకు అండగా నిలిచి అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. ఇప్పటివరకు 1696 కేసులు రిజిస్టర్ కాగా.. వివిధ స్థాయిలో పరిష్కార దశలో ఉండగా.. 143 కేసులు కోర్టు పరిధిలో ఉ న్నాయి. మహిళలకు దిశ, సఖి కేంద్రాలపై అవగాహన కల్పించేందుకు 256 చైతన్య కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. దిశ గృహ హింస నుండి మహిళలను తగిన రక్షణ కల్పించి వారికి కౌన్సిలింగ్ ఇప్పించి 1055 దరఖాస్తులను పరిష్కరించగా.. 1487 కేసులో కోర్టులో ఉన్నాయని అన్నారు.**ఎహౌసింగ్ శాఖ విభాగం** ..జిల్లాలో గ్రామీణ పట్టణ, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కింద కలిపి మొత్తం 436 లే అవుట్లలో 1,00,128 కి పైగా ఇళ్లను ప్రభుత్వమే పేదలకు మంజూరు చేసి నిర్మించి ఇవ్వడం జరుగుతోంది. ఇప్పటివరకు 33,022 గృహాలు పూర్తి కాగా మిగిలినవి పురోగతిలో ఉన్నాయని అన్నారు.**ఎడ్వామా ప్రాజెక్టు** ద్వారా..జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా.. 2024-25 సంవత్సరానికి గాను.. జాబ్ కార్డులు కలిగిన 1,89,423 కుటుంబాలకు.. గాను 30.05.2024 తేదీ నాటికి 55 కుటుంబాలకు 100 రోజులు పనికల్పించడం జరిగిందని అన్నారు.

**రోడ్లు భవనాల శాఖ.....ఆర్ అండ్ బి శాఖ** పరిధిలో జిల్లాలోని ప్రధాన రహదారులు, మరమ్మత్తులు, గ్రామీణ రోడ్లు, ఇతర పనులను అభివృద్ధి చేసేందుకు రూ.919.61 కోట్ల వ్యయంతో 8 పనులు మంజూరు కాగా.. వివిధ దశల్లో పురోగతిలో ఉండగా, 2 టెండరు దశలో ఉన్నాయని అన్నారు.ఎ

**పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం**..జిల్లాలో పీఆర్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో.. పిఎంజిఎస్ వై రోడ్లు, బ్రిడ్జిలు, ఈ ఎపి పనులు, పీఆర్ రోడ్లు, బిల్డింగులు, గ్రామసచివలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ లు, బి.ఎం.సి.యూ., డిజిటల్ లైబ్రరీలు, పాడా పరిధిలో అభివృద్ధి పనులు, బిటి పాట్ హెల్స్ (వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ) మొదలైన మొత్తం 4798 పనులను రూ.1667.78 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టడం జరుగుతోంది. అందులో 3610 పనులు పూర్తికాగా 353 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఇంకా 835 పనులు ప్రారంభం కావాల్సివున్నాయి అని అన్నారు.వీటితో పాటు జిల్లాలోని 549 పంచాయతీల్లో గ్రామీణ నీటిసరఫరా, పారిశుద్ధ్య శాఖ పరిధిలో.. 6,715 చేతిపంపులు, 2,772 రక్షిత మంచినీటి పథకాలు, 13 బహుళ గ్రామ పథకాలు నిర్వహణలో ఉన్నాయన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా 2024 నాటికి అన్ని గ్రామీణ ప్రాంతాల్లో 100% నివాసాలకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా.. 8073 గృహాలకు కుళాయి కనెక్షన్లు ఇచ్చి 100% లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు.వాటర్ గ్రిడ్ లో భాగంగా రూ.480 కోట్ల వ్యయంతో పులివెందుల నియోజకవర్గ ప్రజలకు త్రాగునీరు అందించే లక్ష్యంతో.. చిత్రవతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా ఏడాదికి 0.87 టీఎంసీల నీటిని వినియోగించే ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయి. ఇప్పటివరకు రూ.188.60 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు.**ఎడిఆర్డిఏ ప్రాజెక్టు పరిధిలో**...జిల్లాలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా.. 279477 మంది మహిళలు కలిసి.. 27590 స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి గ్రామీణ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ.. మహిళా సాధికారతను కూడా సాధిస్తున్నారు. పింఛన్ భరోసా కింద మే 2024 నాటికి జిల్లాలో 84,503 మంది పింఛన్ దారులకు సచివాలయ సిబ్బంది ద్వారా రూ.70.12 కోట్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే.. 1,81,882 మంది పెంచన్ దారులకు రూ.54.56 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగింది. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా.. ప్రభుత్వం అన్ని రకాల పెన్షన్లను పెంపుదల చేయడం జరిగిందని అన్నారు.**ఎసాంఘిక సంక్షేమశాఖ...సాంఘిక సంక్షేమ శాఖ** పరిధిలో జిల్లాలో పాఠశాల విద్యకు 53 వసతి గృహాలు, 15 కళాశాల విద్యార్థులకు వసతి గృహాలు నిర్వహణలో ఉన్నాయన్నారు. 2024-25 సం గాను మొత్తం 4683 మంది ప్రీమెట్రిక్, 1388 పోస్ట్ మెట్రిక్ విద్యార్థులు వసతి పొందుతున్నారన్నారు. అంతేకాకుండా.. విద్యార్థులకు ఫీ రీ ఎంబర్స్మెంట్, జీవన్ జ్యోతి విద్యుత్ పథకం, డప్పు కళాకారుల పెన్షన్, చర్మకారుల పెన్షన్ పథకాల అమలు ప్రణాళికాబద్ధంగా జరుగుతోందని అన్నారు.

**పౌర సరఫరాల శాఖ**...జిల్లాలో 5,49,744 రైస్ కార్డులకు గాను..16,62,631 మంది సభ్యులు లబ్ధి పొందుతున్నారు. అలాగే అంత్యోదయా అన్న యోజన ద్వారా 36,608 కార్డులకు గాను 99,948 మందితో కలిపి.. జిల్లాలో మొత్తం 5,86,352 కార్డులకు గాను 17,62,579 మంది సభ్యులు చౌక బియ్యం లబ్ధి పొందుతున్నారు. ఇందులో ఈ-పాస్ ద్వారా 1239 కార్డులకు, ఆన్ లైన్ ద్వారా 1233 మంది రేషన్ సరుకులు అందుకుంటుండగా.. 366 ఎం.డి.యూ ల ద్వారా చౌక బియ్యం, సరుకుల పంపిణీ జరుగుతోందని అన్నారు.**ఎపలువురు సభ్యులు లేవనెత్తిన పలు అంశాలు**...1. గత జెడ్పి సర్వసభ్య సమావేశంలో గౌరవసభ్యులు.. ప్యాక్ హౌస్ లు ఏర్పాటు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, అలాగే జిల్లాలో ఖర్జూరం పంట సాగును సాగుచేసేలా ప్రోత్సహించాలని కోరారు. ఆ మేరకు జిల్లా ఉద్యాన శాఖ అధికారి బదులిస్తూ.. జిల్లాలో ఖర్జురం పంట సాగుకు అనుకూల పరిస్థితులు లేవని తెలిపారు. ప్యాక్ హౌస్ ల కోసం ప్రతి పాదనలు పంపిస్తామన్నారు. 2. పులివెందులలో రూ.23 కోట్లతో ఏర్పాటు చేసిన బనానా కొలెడ్ స్టోరేజీని రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కడప ఎంపీ అవినాష్ రెడ్డి కోరగా.. త్వరలో ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే నిర్వహణలోకి తీసుకువచ్చేలా చూస్తామన్నారు.3. చీనీ చెట్లకు ఏర్పక్ట్ చేసుకున్న డ్రిప్ ఇరిగేషన్ పైపులైన్ వ్యవస్థకు సబ్సిడీని వర్తింపజేయాలని వేంపల్లె జెడ్పిటిసి రవికుమార్ రెడ్డి కోరగా.. జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.4. సదరం క్యాంపుల్లో పారదర్శకంగా వైద్య ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేలా చర్యలను తీసుకోవాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలుపగా.. అన్ని విభాగాల వైద్యులు పర్యవేక్షణలో 100% పారదర్శకంగా ధ్రువీకరణ జరుగుతోందని, ఏవైనా బోగస్ జరిగినట్లు తమరి దృష్టికివస్తే.. ఖచ్చితంగా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.5. వేంపల్లె మండలంలోని ప్రభుత్వసుపత్రిలో గైనకాలజీ వైద్యులను ఏర్పాటు చేసి.. ఈ ప్రాంత వాసుల కష్టాలు తీర్చాలని సభ్యులు కోరారు. అలాగే.. బి.కోడూరు ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి క్వార్టర్స్ నిర్మించి 24 గంటలు వైద్య సదుపాయం అందేలా సహకరించాలని కోరారు. లాగే చెన్నూరు మండలంలోని బలిసిలింగాయపల్లి ప్రాంతంలో పిహెచ్ సి ఏర్పాటు చేయాలని కోరారు.6. జిల్లాలోని అన్ని ఇసుక పాయింట్లలో ఇసుక రేట్లు వేరువేరుగా ఎందుకు నిర్ణయించడం జరిగిందనే.. సందేహాన్ని నివృత్తి చేయాలని జిల్లా కలెక్టర్ వారిని సికే దిన్నె జెడ్పిటిసి నరేన్ రామాంజులరెడ్డి కోరారు. 7. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలకు విస్తృతమైన సేవలు అందాయని.. ఈ ప్రభుత్వం ఆ వ్యవస్థను కొనసాగిస్తామని తెలిపి.. ప్రస్తుతం వారి సేవల వినియోగంలో సందిగ్ధంగా వ్యవహరిస్తోందని.. అందుకు గల కారణాలు తెలపాలని సభముఖంగా కోరారు.8. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త ఇసుక పాలసీ విధివిధానాలు వినియోగదారులకు అర్థంకాని రీతిలో అస్తవ్యస్తంగా ఉ న్నాయని.. ఇసుక విధానాన్ని సవివరంగా.. ప్రజలకు తెలియజేసేల అవగాహన కల్పించాలని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి కోరారు.9. జిల్లాలో పలుచోట్ల అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని.. వాటిని పూర్తిచేసి.. గ్రామాల్లో చిన్నారులు, మహిళల ఆలనాపాలనా సక్రమంగా సాగేలా చూడాలని పలువురు జెడ్పిటిసిలు సభాముఖంగా తెలిపారు.10. త్రీ పేజ్ ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు పనులు జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్నాయని.. త్వరితగతిన పూర్తిచేసి.. ప్రజలను ప్రాణాపాయం నుండి కాపాడాల్సిన అవసరం ఉందని.. పలువురు సభ్యులు విద్యుత్ శాఖ అధికారులను కోరారు.11. జిల్లా పరిషత్ గ్రాంట్ ద్వారా జరిగే.. అభివృద్ధి పనులను.. జెడ్పిటిసిల ద్వారా నిర్వహించే అవకాశం కల్పించాలని పలువురు జెడ్పిటిసిలు.. సభాముఖంగా తెలిపారు.12. ప్రభుత్వం తరపున నిర్వహించే పలు కార్యక్రమాల్లో.. ప్రోటోకాల్ నిబంధనల ఉల్లంఘన జరుగుతోందని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సభాముఖంగా తెలియజేసారు.13. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా కొండలను కొల్లగొడుతున్నారని.. ఈ విషయంలో మైనింగ్ అధికారులు, రెవెన్యూ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని పలువురు సభ్యులు కోరారు. ఈ సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు




OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.